# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 147 పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం- 04 - జున్- 2025


## అమెరికాలో తెలుగు విద్యార్థులకు అండగా ఉంటాం



## బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నాం

- ఏపీ ప్రభుత్వం గోదావరి నదిపై నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌పై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది.
- ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పింది.
- ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్
- ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది.




హైదరాబాద్, జూన్ 03: గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించకుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు. ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు

## ఫించన్ దారులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్..

- ఎన్నికల హామీల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ దూసుకెళ్తోంది.
- ప్రభుత్వంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,
- వృద్ధులతో పాటు ఇతరులకు రూ. 2,016 ఇస్తుండగా.. దివ్యాంగులకు రూ. 4,016 అందిస్తోంది.
- ఆసరా పెన్షన్‌లను రూ. 4వేలకు, దివ్యాంగుల పెన్షన్లను రూ. 4 వేల నుంచి రూ. 6వేలకు పెంచనున్నట్లు




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎన్నికల హామీల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ దూసుకెళ్తోంది. ప్రభుత్వంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పథకంతో పాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ..

తదితర అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది రేవంత్ సర్కార్.

తెలంగాణలోని సంక్షేమ పథకాల్లో అతి ముఖ్యమైనది పింఛన్లు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆసరా పేరుతో ఫించన్ల పంపిణీ చేపట్టింది. అయితే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకం చేయూత గా మారింది. ఈ పథకం కింద రాష్ట్రంలోని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, బీడీ కార్మికులు, డయాలసిస్ రోగులు, ఎయిడ్స్, బోదకాలు వ్యాధిగ్రస్తులు.. తదితరులకు ఆర్థిక సాయం అందిస్తారు. చేయూత పథకం కింద

## ఇందిరాగాంధీ ఎవరికీ భయపడలేదు..




## మహోన్నత ఆశయంతో ఇందిరా డెయిరీ ఏర్పాటు




## జగన్ ఖబడ్దార్.. మంత్రుల హెచ్చరిక

అమరావతి, జూన్ 3: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఉద్దేశించి మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదంటూ ఫైర్ అయ్యారు. మంత్రి సవిత మాట్లాడుతూ.. జగన్ ఒక రంగుల రెడ్డి అని.. ఆయనవి చీప్ పాలిటిక్స్ అంటూ విరుచుకుపడ్డారు. తల్లిని, చెల్లిని మోసం చేసింది జగన్ అని వ్యాఖ్యలు చేశారు. గతంలో ఏపీని గంజాయి రాష్ట్రంగా మార్చారని.. గత 5 ఏళ్లలో దళితులపై దాడులు ఎలా చేశారో చూశామన్నారు. జగన్ రౌడీ షీటర్‌లను పరామర్శించడం

## 85 శాతం ఉద్యోగాలు వారికే..! సరికొత్త విధానం ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

- స్థానికులకు 85 శాతం ఉద్యోగాలు, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లలో మొత్తం
- మొత్తం 10 సంవత్సరాల పాటు


2


## తెనాలి ఘటన: పోలీసుల తీరుపై జగన్ సంచలన ఆరోపణలు




- తెనాలిలో యువకులపై పోలీసుల అమానుషంగా దాడి చేశారన్న జగన్
- ఏప్రిల్ 24న వివాదం, తర్వాత రోజుల తరబడి




# ఇందిరాగాంధీ ఎవరికీ భయపడలేదు..

హైదరాబాద్ : ఆపరేషన్ సిందూర్ పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మధ్యప్రదేశ్ లోని భోపాల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు ప్రధాని మోడీ భయపడ్డారని విమర్శించారు. నరేందర్.. సరెండర్ అనగానే బెదిరిపోయాడని అన్నారు. ట్రంప్ భయంతోనే పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ప్రకటించారని ఎద్దేవా చేశారు. గతంలో పాకిస్తాన్‌తో యుద్ధ సమయంలో ఇందిరా గాంధీ ఎవరికీ భయపడలేదని గుర్తుచేశారు. చైనా, పాకిస్తాన్‌కు భారత్ సత్తా ఏంటో ఆమె చూపించారని అన్నారు. సరెండర్ కావడం బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలకు అలవాటే అని తెలిపారు.

నష్టాల ప్రభావం మిలిటరీపై ఉండదు.. పహెల్గాం ఉగ్రదాడి అత్యంత క్రూరమైన చర్య: సీడీఎస్

ఇదిలా ఉంటే.. ఇంతకుముందు కూడా ఆపరేషన్ సిందూర్‌పై రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పెహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌తోపాటు, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం దాడులు చేసి ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై రాహుల్ గాంధీ చేసిన ట్వీట్ తీవ్ర దుమారం రేపింది. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేయడానికి ముందు.. కేంద్రం పాకిస్తాన్‌కు సమాచారం ఇచ్చినట్లు ఆరోపిస్తూ రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలకు తెరతీశారు. ఈ ట్వీట్ దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఇది మరువక ముందే రాహుల్ ఇవాళ మరోసారి ఆపరేషన్ సిందూర్‌పై హాట్ కామెంట్స్ చేశారు.

## 85 శాతం ఉద్యోగాలు వారికే..!

## సరికొత్త విధానం ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం

స్థానిక ప్రయోజనాలను కాపాడటమే ఈ చర్య లక్ష్యం అని కేంద్రం తెలిపింది. 2019లో జమ్మూ కశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించిన ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత లడఖ్ ప్రజలు తమ భాష, సంస్కృతి, భూమిని కాపాడుకోవడానికి రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరసన తెలుపుతున్నారు. ప్రభుత్వం జారీ చేసిన బహుళ నోటిఫికేషన్ల ప్రకారం, ఉద్యోగాలు, స్వయంప్రతిపత్తి మండలులు, నివాసం, భాషలలో రిజర్వేషన్లకు సంబంధించిన విధానాలలో మార్పులు మంగళవారం నుండి అమల్లోకి వస్తాయి. కొత్త నిబంధనలలో భాగంగా యుటిలో 15 సంవత్సరాల పాటు నివసించిన లేదా ఏడు సంవత్సరాల పాటు చదివిన, యుటిలో ఉన్న విద్యా సంస్థలో 10 లేదా 12 తరగతి పరీక్షలకు హాజరైన వారు యుటి కింద లేదా కంటోన్మెంట్ బోర్డు కాకుండా స్థానిక లేదా ఇతర అధికారం కింద ఏదైనా పదవికి నియామకం కోసం లడఖ్ నివాసంగా ఉంటారు. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వ అధికారులు, అఖిల భారత సేవల అధికారులు, ప్రభుత్వ రంగ సంస్థలు, కేంద్ర ప్రభుత్వ స్వయంప్రతిపత్తి సంస్థ అధికారులు, ప్రభుత్వ రంగ బ్యాంకులు, చట్టబద్ధమైన సంస్థల అధికారులు, కేంద్ర విశ్వవిద్యాలయాలు, కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన పరిశోధనా సంస్థల అధికారులు, మొత్తం 10 సంవత్సరాల పాటు యుటిలో పనిచేసిన పిల్లలు కూడా నివాసానికి అర్హులు.

## ఫించన్ దారులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్..

వివిధ వర్గాలకు చెందిన వారికి ప్రతి నెలా రూ. 4000 అందించనుంది రాష్ట్ర ప్రభుత్వం. ఎన్నికల్లో ప్రకటించిన విధంగా ఫించను పెంపునకు రేవంత్ సర్కార్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆసరా పెన్షన్‌లను రూ. 4వేలకు, దివ్యాంగుల పెన్షన్లను రూ. 4 వేల నుంచి రూ. 6వేలకు పెంచనున్నట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ లోపే పెన్షన్ పెంచి ఆయా వర్గాల వారికి శుభవార్త అందించాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. పింఛను పెంపును అమలు చేసి ఎన్నికల్లోకి వెళ్లడమే శుభపరిణామంగా ప్రభుత్వం యోచిస్తోంది. దీంతో ఫించను పెంపుపై త్వరలోనే అధికారికంగా రేవంత్ సర్కార్ ఓ కీలక ప్రకటన చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల సమయంలో ఇచ్చిన పలు హామీలు నిలబెట్టుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఉచిత బస్సు దగ్గరి నుంచి ఇటీవల ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు పథకం వరకూ రేవంత్ సర్కార్ వేగవంతంగా నిర్ణయాలు తీసుకుంటోంది. దీంతో ఫించన్ల పంపిణీ కూడా వెంటనే చేపట్టాలని స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే పెన్షన్ల పెంపు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇక 2024 సామాజిక సర్వే లెక్కల ప్రకారం తెలంగాణలో మొత్తం 42. 7 లక్షల మంది ఫించను లబ్ధిదారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆసరా పథకం కింద ప్రస్తుతం రాష్ట్రంలోని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, బీడీ కార్మికులు, డయాలసిస్ రోగులు, ఎయిడ్స్, బోదకాలు వ్యాధిగ్రస్తులు.. తదితరులకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. వృద్ధులతో పాటు ఇతరులకు రూ. 2,016 ఇస్తుండగా.. దివ్యాంగులకు రూ. 4,016 అందిస్తోంది. వీటిని అతి త్వరలోనే పెంచేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమవుతోంది.

## కెనడా జీ7 సదస్సుకు

## భారత్‌కు అందని ఆహ్వానం..

ఆరేళ్ల కాలంలో ప్రధాని మోదీ జీ7 సమావేశానికి హాజరుకాకపోవడం ఇదే తొలిసారి. కెనడాలోని అల్బెర్టా ప్రాంతంలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితులు, రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం, ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఇతర కీలక సవాళ్లపై సభ్య దేశాల అధినేతలు చర్చించనున్నారు. అయితే, ఈ కీలక భేటీకి హాజరుకావాల్సిందిగా భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ఆహ్వానం అందలేదు. ఒకవేళ చివరి నిమిషంలో ఆహ్వానం లభించినప్పటికీ, ప్రస్తుతం భారత్-కెనడా మధ్య నెలకొన్న ఉద్రిక్త సంబంధాల నేపథ్యంలో ప్రధాని మోదీ ఈ పర్యటనకు సుముఖత చూపకపోవచ్చనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే, గత ఆరేళ్లలో ప్రధాని మోదీ జీ7 సదస్సుకు హాజరుకాని తొలి సందర్భం ఇదే అవుతుంది. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో స్పందించింది. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ మాట్లాడుతూ, జీ7 కూటమి సభ్య దేశాలైన అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, జపాన్, ఇటలీ, కెనడా దేశాధినేతలతో పాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా వంటి దేశాలకు కూడా ఆహ్వానాలు అందాయని తెలిపారు. 2014కు ముందు జీ8గా ఉన్న సమయంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు క్రమం తప్పకుండా ఆహ్వానాలు అందేవని, 2014 తర్వాత కూడా ఈ సంప్రదాయం కొనసాగిందని గుర్తుచేశారు. అయితే, ఆరేళ్లలో తొలిసారి భారత ప్రధానికి ఆహ్వానం అందకపోవడం దౌత్యపరంగా ఎదురైన భంగపాటేనని ఆయన విమర్శించారు. భారత్-పాకిస్థాన్ మధ్యవర్తిత్వానికి అమెరికాను అనుమతించడం వంటి పరిణామాల తర్వాత ఇది మరో దౌత్యపరమైన వైఫల్యంగా ఆయన అభివర్ణించారు. జీ7 కూటమిలో భారత్ సభ్యదేశం కానప్పటికీ, ఆతిథ్య దేశాల ప్రత్యేక ఆహ్వానం మేరకు భారత ప్రధానులు గతంలో పలుమార్లు ఈ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొన్నారు. గత ఏడాది ఇటలీలో జరిగిన జీ7 సదస్సుకు భారత్‌తో పాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికాకు చెందిన పలు అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ కూడా ఆ సమావేశంలో పాల్గొని తన వాణిని వినిపించారు.


## ఎయిర్‌పోర్టుల పై సీఎం చంద్రబాబు సమీక్ష..

## అధికారులకు కీలక ఆదేశాలు

అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పీపీపీ విధానంలో రద్దీ మేరకు రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టనున్నట్లు సీఎం చంద్రబాబు వివరించారు. హైవేలతో అన్ని రాష్ట్ర రహదారులను అనుసంధానం చేయాలని తెలిపారు. అలాగే. సీఎం చంద్రబాబు ఇవాళ యోగా దినోత్సవం పై సమీక్ష నిర్వహించారు. జూన్ 21 నిర్వహించబోయే యోగ కార్యక్రమం పై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్ , కందుల దుర్గేష్, హోంమంత్రి అనిత , మంత్రి డోలా, మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరయ్యారు.

## కిడ్నీలో రాళ్ల గురించి కొన్ని నిజాలు

మన శరీరంలో కొన్ని రకాల వ్యర్థ పదార్థాలు పేరుకుపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.



అటువంటి వాటిలో యూరిక్ యాసిడ్ రాళ్లు కూడా ఒకటి. ఇవి మూత్రపిండాల్లో ఏర్పడే ఒక రకమైన కిడ్నీ స్టోన్స్. మూత్రంలో యూరిక్ యాసిడ్ పరిమాణం అధికమైనప్పుడు, అది స్ఫటికాలుగా మారి మూత్రపిండాల్లో పేరుకుపోతుంది. ఈ స్ఫటికాలు గట్టిపడి రాళ్లుగా రూపాంతరం చెందుతాయి. ఈ రాళ్లు మూత్రనాళం ద్వారా కిందకు ప్రయాణిస్తాయి. కొన్నిసార్లు ఇవి కదలకుండా ఉండిపోయి తీవ్రమైన నొప్పిని, మూత్రనాళంలో అడ్డంకులు, ఇన్ఫెక్షన్లు మరియు ఇతర ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి.

యూరిక్ యాసిడ్ అంటే ఏమిటి?

యూరిక్ యాసిడ్ అనేది ప్యూరిన్ల జీవక్రియలో భాగంగా ఏర్పడే ఒక వ్యర్థ పదార్థం. ప్యూరిన్లు అనేవి కొన్ని రకాల ఆహార పదార్థాలలో ఉంటాయి మరియు మన శరీరం కూడా సహజంగా వీటిని ఉత్పత్తి చేస్తుంది. సాధారణంగా, యూరిక్ యాసిడ్ మూత్రంలో కరిగిపోయి బయటకు విసర్జించబడుతుంది. అయితే, మూత్రం మరీ ఆమ్లయుతంగా మారినా లేదా చిక్కగా తయారైనా, యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి రాళ్లు ఏర్పడటానికి దారితీస్తుంది. ఈ రాళ్లు చాలా చిన్న పరిమాణం నుండి పెద్దగా అడ్డంకులు కలిగించేంత పరిమాణం వరకు ఉండవచ్చు. కాల్షియం ఆధారిత రాళ్లతో పోలిస్తే, యూరిక్ యాసిడ్ రాళ్లను తరచుగా జీవనశైలి మార్పుల ద్వారా చికిత్స చేయవచ్చు. అందుకే వీటిని ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యం.

యూరిక్ యాసిడ్ రాళ్ల లక్షణాలు

చిన్న రాళ్లు ఎటువంటి లక్షణాలు చూపించకుండానే మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోవచ్చు. కానీ, పెద్ద రాళ్లు ఏర్పడినప్పుడు నొప్పి, మూత్రం సరిగా రాకపోవడం, ఇన్ఫెక్షన్ వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. సాధారణంగా కనిపించే కొన్ని లక్షణాలు కింద ఇవ్వబడ్డాయి: నడుముకు ఇరువైపులా లేదా కింది భాగంలో తీవ్రమైన నొప్పి. నడుము భాగంలో లేదా కడుపులో నొప్పి తగ్గకుండా ఉండటం. మూత్రంలో రక్తం కనిపించడం. వికారం లేదా వాంతులు. జ్వరం మరియు చలి. మూత్రం దుర్వాసన రావడం లేదా నురగతో కూడి ఉండటం. యూరిక్ యాసిడ్ రాళ్లు ఎలా ఏర్పడతాయి? యూరిక్ యాసిడ్ రాళ్లు ఏర్పడటానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో కొన్ని ముఖ్యమైనవి: ఆహారంలో యూరిక్ యాసిడ్ లేదా ప్రోటీన్‌ను ప్రాసెస్ చేయడంలో సమస్యలు శరీరం యూరిక్ యాసిడ్ లేదా ప్రోటీన్‌ను సరిగ్గా ప్రాసెస్ చేయలేనప్పుడు, మూత్రంలో యాసిడ్ పేరుకుపోతుంది. ఇది తరచుగా తల్లిదండ్రుల నుంచి జన్యుపరంగా సంక్రమిస్తుంది. గౌట్ వంటి పరిస్థితులలో ఇది కనిపిస్తుంది. గౌట్ ఉన్నవారిలో రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు ఎక్కువగా ఉండి,

# బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నాం

మొదటి పేజి తరువాయి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి నదికి వరద పోటెత్తే క్రమంలో నీరు సముద్రం పాలవుతుంది. ఈ నేపథ్యంలో ఆ నీటిని ప్రజా ప్రయోజనాల కోసం మళ్లించాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా ఆ వరద నీటిని రాయలసీమతోపాటు ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు మళ్లించాలని భావించింది. తద్వారా తాగు, సాగు నీటి అవసరాలు తీర్చవచ్చని చెప్పింది. ఆ క్రమంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కేంద్రంతో ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు చర్చించారు. అలాగే ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను సైతం కేంద్రానికి లేఖ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో



జూన్ 2వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శితోపాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో ఏపీ జలవనరులు శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ఏపీ ప్రభుత్వ నీటి సలహాదారు వెంకటేశ్వరరావు సమావేశమయ్యారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం గురించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి ఏపీ అధికారులు సోదాహరణగా వివరించారు. ఈ సందర్భంగా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు ఏమైనా నష్టం జరిగే అవకాశముందా అనే విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారులు.. ఏపీ అధికారులను ప్రశ్నించగా.. వాటికి సైతం రాష్ట్ర అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం రూ. 81 వేల కోట్లతో నిర్మించ తలపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై ఇప్పటికే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కె. కవిత అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ నిర్మిస్తుందని ఆమె ఇటీవల మీడియాలో మాట్లాడుతూ గుర్తు చేశారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు.

# జగన్ ఖబడ్దార్.. మంత్రుల హెచ్చరిక

మొదటి పేజి తరువాయి

జగన్ ఎలా మోసం చేశారో తెలుసన్నారు. పింఛన్‌ను రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు ఒకేసారి పెంచామని.. దేశంలో ఇంత పెద్ద ఎత్తున పింఛన్ ఇచ్చే ప్రభుత్వం ఎక్కడ ఉందో చూపించు అంటూ జగన్‌కు సవాల్ విసిరారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. 'జగన్ నీ భూ చట్టాలను రద్దు చేశాం. నీ హయంలో ఎన్ని లక్షల ఎకరాలు అక్రమాలు చేశారో.. ఇప్పుడు బయటికి వస్తున్నాయి' అని తెలిపారు. రాయలసీమను అభివృద్ధి చేసింది చంద్రబాబు నాయుడు అని చెప్పుకొచ్చారు. కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం ప్రారంభం కానుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు ధ్వంసం చేశారని మండిపడ్డారు. అమ్మ ఒడి పథకం ద్వారా ఎంత మందికి ఇచ్చావు జగన్ అంటూ ప్రశ్నించారు. తాము తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉన్నా రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ల్యాండ్, వైన్, మైన్‌లో అక్రమాలు చేశారంటూ మంత్రి సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



### జగన్ సిగ్గుపడాలి: మంత్రి అనగాని

గంజాయి అమ్మే రౌడీ మూకలను పరామర్శించేందుకు తెనాలి వెళ్లిన జగన్ సిగ్గుపడాలి అని మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యలు చేశారు. తొమ్మిది కేసులు ఎదుర్కొంటున్న జాన్ విక్టర్ అమాయకుడైన అడ్వకేట్ అంటూ చెప్పడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీ మూకలతో దాడులు చేయించడమే రాజకీయంగా నడిపిన వ్యక్తి జగన్ అంటూ విరుచుకుపడ్డారు. గత ఎన్నికల్లో జగన్ రౌడీ రాజకీయానికి చెంప చెళ్లుమనిపించినా.. క్రిమినల్ బుద్ధి అయితే ఇంకా మారలేదన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యం కుటుంబాన్ని కనీసం పరామర్శించని జగన్.. గంజాయి ముఠా వద్దకు మాత్రం పరిగెత్తుకొని వెళ్లారంటూ ఫైర్ అయ్యారు. జగన్‌కు తెలిసిందల్లా అరాచకం, బెదిరింపులు, అవినీతి, విధ్వంసం మాత్రమే అంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు.

### జగన్ ఓ సైకో: ధూళిపాళ్ల

అమరావతి: జగన్ మరోసారి సైకోలను మానసికంగా సిద్ధం చేస్తున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల శాసనసభ్యుడు వైఎస్ జగన్ తెనాలి పర్యటనలో పోలీసు వాహనం మీద ఎక్కి వికృత చేష్టలకు పాల్పడిన సైకో అని వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి పైశాచిక సైకోలకు మద్దతు పలకడానికి వెళ్లేందుకు సిగ్గుండాలని ఫైర్ అయ్యారు. ప్రజలు దిక్కరించినా జగన్ వైఖరిలో మార్పు లేదన్నారు. జగన్ లాంటి వ్యక్తులు ప్రజల్లో తిరిగే నైతిక హక్కు, ప్రజాస్వామ్యంలో ఉండే హక్కు లేదన్నారు. జగన్ 2.0 చూపిస్తానంటూ సైకోలను ఉసిగొల్పి అరాచకాలను మళ్ళీ మొదలెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పోలీసుల వాహనం మీద హల్‌చల్ చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.

# తెనాలి ఘటన: పోలీసుల తీరుపై జగన్ సంచలన ఆరోపణలు

మొదటి పేజి తరువాయి



ఈ ఘటనలో బాధితులుగా ఉన్నారు. వీరు దళిత, మైనారిటీ వర్గాలకు చెందినవారని, అణగారిన వర్గాల యువకులని జగన్ పేర్కొన్నారు. ఏప్రిల్ 24న తెనాలిలోని ఐతానగర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఓ కానిస్టేబుల్ సివిల్ డ్రెస్సులో ఎవరితోనో గొడవపడుతుండగా, ఈ యువకులు జోక్యం చేసుకుని, "మా ఏరియాకు వచ్చి ఎందుకు గొడవ చేస్తున్నారు?" అని ప్రశ్నించారని జగన్ తెలిపారు. ఇదే వారు చేసిన తప్పయిందని ఆయన అన్నారు. ఆ కానిస్టేబుల్ జాన్ విక్టర్ బైక్ తాళాలు, ఫోన్ లాక్కున్నాడని, వారు వాటిని తిరిగి తీసుకున్న తర్వాత ఎవరి దారిన వారు వెళ్లిపోయారని వివరించారు. అయితే, మరుసటి రోజు ఏప్రిల్ 25న, సదరు కానిస్టేబుల్ మరికొందరు పోలీసులతో కలిసి మంగళగిరి వెళ్లి జాన్ విక్టర్, కరీముల్లాలను కొట్టుకుంటూ తెనాలి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారని జగన్ ఆరోపించారు. ఆ రోజు రాత్రంతా వారిని తీవ్రంగా కొట్టారని తెలిపారు. ఏప్రిల్ 26న ఉదయం, స్టేషన్ సమీపంలోని ఐతానగర్ రోడ్డుపైకి తీసుకెళ్లి మళ్లీ విచక్షణారహితంగా కొట్టారని, వారి పరువు ప్రతిష్టలతో ఆడుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిలో తెనాలి టూ టౌన్ సీఐతో పాటు పక్క పోలీస్ స్టేషన్ సీఐ కూడా పాల్గొన్నారని జగన్ ఆరోపించారు. కాళ్లపై లాఠీలతో కొట్టడం వల్ల తీవ్రమైన గాయాలయ్యాయని, బొబ్బలు కట్టిన దృశ్యాలను ఆయన ప్రస్తావించారు. ఏప్రిల్ 27న, అంటే మూడో రోజు, యువకులను మరో రోడ్డు సెంటర్ అయిన లింగారావు సెంటర్‌కు తీసుకెళ్లి పట్టపగలు మళ్లీ రెండోసారి దారుణంగా కొట్టారని జగన్ వివరించారు. మూడు రోజులుగా పోలీసుల అదుపులోనే ఉన్న విక్టర్ జేబులో పోలీసులే ఒక కత్తి పెట్టి, ఇద్దరు వీఆర్ఓలను పిలిపించి, అతని వద్ద మారణాయుధం దొరికినట్లు పంచనామా రాసుకున్నారని సంచలన ఆరోపణ చేశారు. "మూడు రోజులు మీ దగ్గరే ఉన్న వ్యక్తి జేబులోకి కత్తి ఎలా వచ్చింది?" అని జగన్ పోలీసులను సూటిగా ప్రశ్నించారు.

### వైద్య పరీక్షలు, కోర్టులో హాజరుపరిచిన తీరుపై ఆగ్రహం

ఇంత దారుణంగా కొట్టి, తీవ్ర గాయాలపాలైన యువకులను ఏప్రిల్ 28న కోర్టులో హాజరుపరిచే ముందు డాక్టర్ వద్దకు తీసుకెళ్లారని, అక్కడ ఎలాంటి గాయాలు లేవని డాక్టర్ చేత సర్టిఫికెట్ ఇప్పించుకున్నారని జగన్ ఆరోపించారు. "పోలీసులు కొట్టారని, గాయాలున్నాయని జడ్జిగారికి చెబితే మళ్లీ ఎస్పీ ఆఫీస్‌కు తీసుకెళ్లి కరెంట్ షాక్ ఇస్తామని పోలీసులు బెదిరించారు" అని బాధితులు చెప్పినట్లు ఆయన తెలిపారు. "మనం ఏ సమాజంలో ఉన్నాం?" అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

### జగన్ సంధించిన ప్రశ్నలు

ఈ సందర్భంగా జగన్ పోలీసుల తీరుపై పలు కీలక ప్రశ్నలు సంధించారు: ఏప్రిల్ 24న తమపై హత్యాప్రయత్నం జరిగిందని కానిస్టేబుల్ చెబుతుంటే, మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు? పోలీస్ స్టేషన్ కిలోమీటర్ దూరంలోనే ఉంది కదా? సివిల్ డ్రెస్సులో ఉన్న కానిస్టేబుల్ అంబేద్కర్ విగ్రహం వద్దకు ఎందుకు వచ్చాడు? ఈ ముగ్గురు యువకులతో ఎందుకు గొడవపడ్డాడు? ఏప్రిల్ 25న ఉదయం అదుపులోకి తీసుకున్న యువకులను 24 గంటల్లో కోర్టులో ఎందుకు హాజరుపరచలేదు? ఇది చట్టాన్ని ఉల్లంఘించడం కాదా? ఈ కేసు టూ టౌన్ పోలీసులు చూస్తుంటే, మరో పోలీస్ స్టేషన్ సీఐకి ఈ కేసుతో ఏం సంబంధం? అతను కూడా ఎందుకు కొట్టాడు? కోర్టుకు తీసుకెళ్లే ముందు ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసులు కొట్టారని, గాయాలున్నాయని యువకులు చెప్పినా, డాక్టర్లు ఎందుకు నమోదు చేయలేదు? మెడికో లీగల్ కేసు అవుతుందని భయపడ్డారా లేక ప్రలోభాలకు లొంగిపోయారా?

వీడియో లీక్, రౌడీ షీట్ల వ్యవహారం

ఏప్రిల్ 26న నడిరోడ్డుపై యువకులను కొడుతున్న దృశ్యాలను పోలీసులే వీడియో తీశారని, నెల రోజుల తర్వాత ఆ వీడియో బయటకు వచ్చిందని జగన్ తెలిపారు. పోలీసుల్లోనే కొందరు మంచివారు ఈ అన్యాయాన్ని జీర్ణించుకోలేక వీడియోను విడుదల చేసి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఘటన జరిగిన తర్వాత, విషయం పెద్దది అవుతుందని తెలిసి, బాధితులైన రాకేష్, విక్టర్, కరీముల్లాలపై రౌడీ షీట్లు తెరిచారని జగన్ ఆరోపించారు. "ఒక జూనియర్ అడ్వకేట్, పాలిటెక్నిక్ చదివిన విద్యార్థి, మెకానిక్‌గా పనిచేస్తున్న యువకుడిపై ఎలాంటి ఆధారాలు లేకుండా ఘటన జరిగిన తర్వాత రౌడీ షీట్లు ఎలా తెరుస్తారు?" అని ఆయన ప్రశ్నించారు. వారిపై గతంలో ఏవైనా కేసులుంటే ఉండొచ్చని, కానీ వాటికి ఈ ఘటనకు ఏం సంబంధమని నిలదీశారు. కరీముల్లా అనే 21 ఏళ్ల యువకుడిపై ఎలాంటి పాత కేసులు లేవని ఆయన స్పష్టం చేశారు. బాధితుల కుటుంబాల్లో చదువుకున్న వాళ్లు ఉన్నారని... రాకేష్ చెల్లెలు ఇంజనీర్ అని, రాకేష్ కూడా పాలిటెక్నిక్ మెకానికల్ చదివాడని జగన్ గుర్తుచేశారు. ఇలాంటి వారి పరువు తీస్తూ, నడిరోడ్డు మీద కొట్టి, పబ్లిక్ షేమింగ్ చేయడం ధర్మమేనా అని ప్రశ్నించారు. పోలీసులు తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి, బాధితులపై సంఘ విద్రోహ శక్తులు, నేరస్తులు, గంజాయి బ్యాచ్, రౌడీలుగా ముద్ర వేస్తున్నారని ఆయన ఆరోపించారు. మంగళగిరికి చెందిన వారిని తెనాలికి తీసుకొచ్చి కొట్టడం వెనుక ఆంతర్యమేమిటని, ఇది పోలీసులు చెబుతున్నవన్నీ అవాస్తవాలని చెప్పడానికి నిదర్శనం కాదా అని జగన్ వ్యాఖ్యానించారు. ఈ మొత్తం ఘటనపై సమగ్ర విచారణ జరిపి, దోషులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## వర్షాలే వర్షాలు..

## వచ్చే 3 రోజులు ఏపీలో వాతావరణం

మొదటి పేజి తరువాయి

అమరావతి : నైరుతి రుతుపవనాలు తెలుగు రాష్ట్రాల్లో విస్తరిస్తున్నాయి.. వీటి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే మూడు రోజులు వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది.. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేసింది. ఆంధ్ర ప్రదేశ్ - యానంలో దిగువ ట్రోపో ఆవరణములో నైరుతి - పశ్చిమ దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి.

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం - దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:-

మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. బుధవారం, గురువారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.

రాయలసీమ:-

మంగళవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. బుధవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. గురువారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది. గమనిక : రాగల నాలుగు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు లో క్రమముగా 2 - 3 శీ%జ% పెరిగే అవకాశముంది.

## మహోన్నత ఆశయంతో

## ఇందిరా డెయిరీ ఏర్పాటు

మొదటి పేజి తరువాయి

మధిర : మధిర నియోజకవర్గంలో గొప్ప ఆశయంతో చేపట్టిన కార్యక్రమం ఇందిరా డెయిరీ అని, అధికారులు మనస్ఫూర్తిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. ఇందిరా డెయిరీ పథకంలో ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. కాంట్రిబ్యూషన్ కు సంబంధించి సభ్యులకు అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరా డెయిరీ సభ్యులకు భూమి ఉండాలన్న నిబంధన ఏదీ లేదని, అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న ఐదు నెలల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

ఎర్రగడ్డ మానసిక రోగుల ఆసుపత్రిలో తీవ్ర విషాదం.. ఒకరు మృతి, 30 మందికి సీరియస్

పనులు వేగవంతం చేసేందుకు గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ముజమిల్ ఖాన్ ను ఆదేశించారు. గేదెల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాల సమీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టి వారికి ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పథకం పకడ్బందీగా చేపట్టి పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిటిడబ్ల్యుఓ విజయలక్ష్మి, ఎల్ డి ఎం శ్రీనివాస రెడ్డి, డివిహెచ్ఓ శ్రీనివాస రావు, డీఏఓ పుల్లయ్య, డిబిసిడిఓ జ్యోతి, ఇడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ప్రక్షాళనతోనే ఏపీ వర్సిటీల పునరుత్తేజం

రాష్ట్రంలో ఉన్నత విద్యారంగం గత ఐదేళ్ళ వైసీపీ ప్రభుత్వంలో భ్రష్టుపట్టిపోయింది. ఆ ఫలితాల్ని ఇప్పుడు రాష్ట్ర ప్రజలు అనుభవిస్తున్నారు. ఈ పరిస్థితుల నుంచి ఉన్నత విద్యారంగాన్ని ప్రక్షాళన చేసే పనిలో రాష్ట్ర ప్రభుత్వం తలమునకలై ఉంది. బ్రిటీష్ పాలన నుంచి ఈ రాష్ట్రంలో విజయవంతంగా నడుస్తున్న చరిత్ర కలిగిన ఎయిడెడ్ కళాశాలల వ్యవస్థను వైసీపీ ప్రభుత్వం నాశనం చేసింది. యూజీ అధ్యాపకుల్లో తమకు ఇష్టమైన కొందరిని తీసుకెళ్ళి డిప్యుటేషన్ మీద యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల టీచింగ్‌లో నియమించారు. ఏపీ యూనివర్సిటీల చట్టం, అకడమిక్ సెనేట్ల నియమావళిని పట్టించుకోలేదు. పైగా ఈ అధ్యాపకుల్ని ఎన్ఐఆర్ఎఫ్, నాక్ కమిటీల ముందు ప్రొఫెసర్లుగా చూపించారు. అప్పటి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి, ఆ శాఖ మంత్రి ప్రమేయం లేకుండా మొత్తం ఉన్నత విద్యారంగంలో ఆధిపత్యం చలాయించారు. ఆయన ముఖ్యమంత్రికి బంధువు కావడంతో రాష్ట్రంలో ఉన్నత విద్యామండలి పరిధిలో విధులు నిర్వహించే ఏ వ్యక్తీ నోరు మెదప లేదు. ఈయనకి తోడు విజయసాయిరెడ్డి దన్నుతో అప్పటి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాదరెడ్డి తన ఇష్టానుసారం వ్యవహరించారు. ఎయిడెడ్ అధ్యాపకుల్ని విశ్వవిద్యాలయంలోకి తీసుకొచ్చి గందరగోళం సృష్టించారు. మచిలీపట్నం కృష్ణా యూనివర్సిటీ నుంచి ఇద్దరు జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి బదిలీ మీద తీసుకొచ్చారు. వీరికి మచిలీపట్నంలో ఒక్కొక్కరికీ పది మంది చొప్పున పిహెచ్.డి. పరిశోధకులు కూడా ఉన్నారు. ఈ నిర్ణయం ముమ్ముందు సహాయక ఆచార్యుల ఉద్యోగాల భర్తీలో ఓపెన్ కేటగిరీ పోస్టుల రోస్టర్ పాయింట్లకి అడ్డంకిగా మారుతుంది. దీంతో ఆశావహులు న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తారు. వీటిని ఇప్పటికైనా సంస్కరించకపోతే రాష్ట్రం మొత్తం భర్తీ ప్రక్రియకు ముప్పు వాటిల్లుతుంది. ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి అవినీతి కార్యకలాపాల మీద ప్రభుత్వం విజిలెన్స్ విచారణ చేపట్టనున్నట్టు హెచ్ఆర్డీ మంత్రి నారా లోకేష్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనమండలిలో ప్రకటించారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి అవినీతి దారిలో అడ్డగోలుగా వెళ్ళారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి, మాజీ ముఖ్యమంత్రి ఓఎస్డీ ధనంజయరెడ్డి సతీమణిని కూకట్‌పల్లి జేఎన్టీయూ నుంచి తిరుపతి శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఫిజిక్స్ విభాగంలోకి సరాసరి ప్రొఫెసర్‌గా నియమించేశారు. ఇవన్నీ యూజీసీ, ఏపీ యూనివర్సిటీ చట్టాన్ని ధిక్కరించడమే కాకుండా, ఉన్నత విద్య, పరిశోధన విలువల్ని మంటగలపడమే అవుతుంది. ప్రభుత్వం మొత్తంగా మకిలిని కడిగితేనే ప్రక్షాళన జరిగినట్టు. లేకుంటే గత ప్రభుత్వ అవినీతి, అక్రమ మరకల మీద రంగులు పూసినట్టవుతుంది. వైసీపీ ప్రభుత్వ తప్పిదాల మీద విచారణ జరిగితీరాలి. అప్పుడే ఉన్నత విద్యావంతులయిన మేధావులు, నిరుద్యోగులు సంతృప్తి వ్యక్తం చేస్తారు. విజయనగరం జేఎన్టీయూ నుంచి ఒక అధ్యాపకుడిని డిప్యుటేషన్ మీద తీసుకొచ్చి జవాబు పత్రాల వాల్యుయేషన్ ఇన్‌చార్జిగా నియమించారు. అతనితో వాల్యూయేషన్, రీ వాల్యూయేషన్లలో చాలా తప్పులు చేయించారని వర్సిటీ వర్గాల్లో తీవ్రప్రచారం జరిగింది. ఐపీఎస్ అధికారి సంజయ్ ఎంటెక్ పరీక్షలను వేరే వ్యక్తులతో పరీక్షలు రాయించి, ప్రథమశేణి మార్కులతో ఆయనను పాస్ చేశారు. అంతేగాక వీసీ ప్రసాదరెడ్డి పాలనకు వ్యతిరేకంగా ఉన్న విద్యార్థి నాయకుల్ని ముందస్తు అరెస్టులు చేయించి, స్నాతకోత్సవంలో అతిరథ, మహారథుల సమక్షంలో సంజయ్‌కి డిగ్రీ ప్రదానం చేశారు. ఇటువంటి అతిక్రమణలు ఇంకా ఎన్నో ఉన్నాయి. ఈ ఘటనలన్నీ గత ప్రభుత్వంలో మీడియాకి ఎక్కాయి. అయినా అప్పటి ప్రభుత్వం వీటిని లెక్కచేయలేదు. అప్పటి పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎగ్జామినేషన్ డీన్, ప్రస్తుత ప్రభుత్వంలో గత ఏడాది జూల్కైలో ఒక యూనివర్సిటీకి ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్‌గా నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగాన్ని ఇప్పటి వరకు పట్టిపీడిస్తున్న సమస్యల్ని పరిష్కరించి, వర్సిటీల ప్రక్షాళనకు ప్రభుత్వం వెళ్లవలసి ఉంది. గత ప్రభుత్వ తప్పిదాల్ని వెలికితీసి, వాటిని సరిచేయాలి. రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పాయింట్ వంటి సమస్యల్ని ముందుగానే నివారించాలంటే ఇవన్నీ జరగాలి. లేకుంటే విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగ ప్రకటనలన్నీ న్యాయస్థానాల్లో అపరిష్కృతంగా మిగిలిపోతాయి. 2017, 18 సంవత్సరాల్లో తెలుగుదేశం ప్రభుత్వం స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి కూడా ఉద్యోగాల భర్తీ నిలిచిపోవడానికి ఈ తప్పిదాలే కారణం. ఇప్పటికీ ఈ కేసులు సుప్రీంకోర్టులో కొనసాగుతున్నాయి. వైసీపీ ప్రభుత్వం 2023లో ఎన్నికల షెడ్యూల్‌కు నాలుగు నెలల ముందు విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల భర్తీకి బూటకపు ప్రకటన విడుదల చేసింది. మూలిగే నక్కమీద తాటిపండు పడినట్టు నిరుద్యోగుల నుంచి ఫీజుల రూపేణా కోట్లాది రూపాయిల డబ్బు కొల్లగొట్టేసింది. దీని మీద కూడా ప్రస్తుత ప్రభుత్వం విచారణ కమిటీ వేసి, నిజానిజాలు వెల్లడించాలి. రాష్ట్ర విభజన తరువాత ఇక్కడి విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల ఉద్యోగాల భర్తీ జరగనేలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2014కి ముందు అప్పటి ప్రభుత్వం భర్తీ చేసిన ఒక జనరల్, మరో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీలో వచ్చిన ఆచార్యులు మాత్రమే ఇప్పుడు ఉన్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్ని సమర్థవంతంగా నడపాలంటే ఈ అరకొర ఆచార్యుల సంఖ్య సరిపోదు.

## సంయమనం అవసరం




నెత్తురు చిందకుండా, నష్టం జరగకుండా యుద్ధం సాగుతుందనీ, ముగుస్తుందనీ ఎవరూ అనుకోరు. ప్రత్యర్థిని చిత్తు చేద్దామని ఇరుపక్షాలూ విశ్వప్రయత్నం చేస్తాయి. కానీ అనేక కారణాలవల్ల ఎవరో ఒకరినే విజయం వరిస్తుంది. ఇందులో సరైన అంచనాలకు రాలేకపోవటం దగ్గరనుంచి స్థానిక వాతావరణ స్థితిగతుల వరకూ చాలా వుంటాయి. ఈ సంగతి తెలిసి కూడా మన విపక్షాలు, ప్రత్యేకించి కాంగ్రెస్ మొన్నటి 'ఆపరేషన్ సిందూర్'లో మనకు కలిగిన నష్టాలగురించి వెంటనే వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నాయి. యాదృచ్ఛికంగానే కావొచ్చుగానీ... మన రక్షణ దళాల చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ శనివారం సింగపూర్‌లో మాట్లాడుతూ మన దళాలు చేసిన కొన్ని 'వ్యూహాత్మక తప్పిదాల' కారణంగా జెట్ విమానాలు కోల్పోయామని చెప్పటం వివాదాస్పదమైంది. ఆ అంశాన్ని ప్రభుత్వ పెద్దలకు వదలటం లేదా వారితో చర్చించి ఎప్పుడు ఏ విధంగా చెప్పాలో సలహా తీసుకోవటం సరైన విధానం. విదేశీ గడ్డపై చెప్పటమైతే ఎంతమాత్రమూ సరికాదు. పైగా ఆయన సింగపూర్ వెళ్లింది ఏటా జరిగే అంతర్ ప్రభుత్వాల భద్రతా వ్యవహారాలపై నిర్వహించే 'షాంగ్రీ లా డైలాగ్' కోసం. అందులో పాకిస్తాన్ త్రివిధ దళాల చీఫ్ కూడా పాల్గొన్నారు. ఒకపక్క మన ఎంపీల అఖిలపక్ష బృందాలు పాకిస్తాన్ ఆగడాల గురించీ, వాటిని నిలువరించక తప్పని స్థితి గురించీ వివరించటానికి వేర్వేరు దేశాల్లో పర్యటిస్తున్నాయి. కనుక జనరల్ చౌహాన్ ప్రకటన ఏ రకంగా చూసినా సమయం, సందర్భం లేనిది. కొందరు మాజీ సైనికాధికారులూ, నిపుణులూ చెప్పినట్టు పాకిస్తాన్‌కు మన దళాలు కలిగించిన భారీ నష్టంతోపాటు దీన్నీ చెప్పివుంటే ఇంత వివాదమయ్యేది కాదేమో! గత నెల 7 నుంచి పదో తేదీ వరకూ సాగించిన దాడుల్లో మన నష్టం ఏపాటో చెప్పాలని విపక్షాలు కోరుతున్నాయి. దాడి చేయటానికొచ్చిన రఫేల్ యుద్ధ విమానాలను కూల్చేశామని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన ప్రచారం ఆధారంగా కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ఈ డిమాండ్ మొదలుపెట్టారు. మన సైనిక దళాలు సాధిస్తున్న విజయాలను ఎన్డీయే ప్రభుత్వం తన సత్తాకు ప్రతీకగా చెప్పుకోవటాన్ని నిరోధించేందుకు విపక్షాలు ఈ ప్రయత్నం చేసివుండొచ్చు. కానీ ఎప్పుడు ఎక్కడ ఎలా దాడిచేయాలనే అంశాలను పూర్తిగా త్రివిధ దళాలకు అప్పగించాక వాటిపై అనుకూలంగా లేదా వ్యతిరేకంగా మాట్లాడటం ఎవరు చేసినా తప్పే. యుద్ధంలో తొలి క్షతగాత్ర సత్యమేనంటారు. ఎందుకంటే అవతలి పక్షాన్ని చావుదెబ్బ తీశామని, అనేకమంది శత్రు సైనికుల్ని హతమార్చామని, కీలక స్థావరాలు ధ్వంసం చేశామని ప్రభుత్వాలు చెప్పటం ప్రపంచంలో ఎక్కడైనా వున్నదే. యుద్ధం ముగిసిన కొన్నాళ్లకుగానీ వాస్తవ గణాంకాలు బయటకు రావు. మన విపక్షాలు అంతవరకూ ఆగలేకపోయాయి. పాక్ మీడియా వార్తల్ని విశ్వసించి మన ప్రభుత్వాన్ని నిలదీయటం మొదలుపెట్టాయి. ఇదంతా రాజకీయంగా బీజేపీకి లాభిస్తుందన్న ఆందోళనే దీనికి కారణం. ఎప్పుడూ లేనివిధంగా 'ఆపరేషన్ సిందూర్' సమయంలో సామాజిక మాధ్యమాల్లో, చానెళ్లలో మన సేనలు పాకిస్తాన్ నగరాలను నేలమట్టం చేయటం మొదలుకొని పలు విజయాలు సాధించినట్టు ప్రచారం సాగింది. ఇదెంత ముదిరిందంటే... ఒక దశలో మన ప్రభుత్వం ఖండించాల్సి వచ్చింది కూడా. మరోపక్క యుద్ధంవల్ల కలిగే అనర్థాల గురించి చెప్పిన మాజీ సైనికాధికారులనూ, వారి కుటుంబసభ్యులనూ దూషించటం, ఉగ్రవాదుల దుర్మార్గానికి భర్తను కోల్పోయిన యువతి ముస్లింలపై ద్వేషం వద్దని అన్నందుకు ఆమెను దుర్భాషలాడటం వంటి వైపరీత్యాలూ చోటుచేసుకున్నాయి. కొందరైతే దాడులు నిలిపేస్తున్నట్టు ప్రకటించిన మన విదేశాంగ శాఖ కార్యదర్శిపైనా, ఆయన కుటుంబసభ్యులపైనా నోరుపారేసుకున్నారు. యుద్ధకాలంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఇచ్చే సూచనలనూ, సలహాలనూ పాటించటం తప్ప ఉన్మాదం ఆవహించినట్టు ఊగిపోవటం సరైంది కాదు. ఇందువల్ల మన జవాన్లకు వీసమెత్తు ఉపయోగం లేదు సరికదా... ప్రజల్లో తప్పుడు భావాలు వ్యాప్తి చెందే ప్రమాదం వుంటుంది. దాడులు ఎప్పుడు మొదలెట్టాలో, ఎప్పుడు ఆపాలో, ఏ దశలో ఏం చేయాలో నిర్ణయించటానికి ప్రభుత్వం ఉన్నప్పుడు గుంపులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించటం అనర్థదాయకం. చౌహాన్ చెబుతున్న ప్రకారం నాలుగు రోజుల దాడుల్లో తొలి రెండు రోజులూ మనకు నష్టం వాటిల్లింది. వెంటనే లోపాలు గుర్తించి సరిచేసుకోవటం పర్యవసానంగా ఆ తర్వాత మన జెట్ విమానాలు శత్రు స్థావరాలను ధ్వంసం చేయగలిగాయని ఆయన అన్నారు. ఏ లోపమూ చోటుచేసుకోకుండా, ఏ నష్టమూ జరగకుండా మనం కోరుకున్న ప్రకారం అంతా జరిగిపోవాలనుకునేవారికి ఇది నిరాశ కలిగించవచ్చు. బీజేపీ అగ్ర నాయకులంతా ఈ విజయాలను తమ వ్యక్తిగత ఖాతాలో వేసుకోవటం కాంగ్రెస్ పార్టీకి కంటగింపు కావొచ్చు. కానీ దేశ రక్షణకు సంబంధించిన అంశాల్లో సంయమనం పాటించటం అందరి బాధ్యత. దాడులు ప్రారంభించటానికి ముందు అఖిలపక్ష సమావేశం నిర్వహించి వారి మద్దతు కోరిన ప్రభుత్వం ముగించటానికి ముందు కూడా ఆ పనే చేసివుంటే బాగుండేది. కనీసం మన దళాలు సాధించిన విజయాలు, మన నష్టాల గురించి ఈ నెల్నాళ్లలోనైనా అఖిలపక్షం నిర్వహిస్తే సమస్య తలెత్తేది కాదు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఈ తరహా ఉదంతాలు ఇకపై పునరావృతం కాకూడదనుకుంటే కేంద్రం ఆ పని చేయాలి. అందులో అధికార, విపక్షాల వ్యవహారశైలి గురించీ, కొన్ని శక్తులనుంచి అతిగా వచ్చిన స్పందనల గురించీ తన వైఖరేమిటో చెప్పాలి. కష్టకాలంలో సంయమనం పాటించటం ఎంత

## డాలస్‌లో గులాబీ సంరంభం

జూన్ 2 అంటే బిగించిన పిడికిలి తెలంగాణ భౌగోళిక పటంగా పరిణమించిన రోజు. ఆత్మగౌరవ పోరాటం అద్వితీయ విజయం సాధించి న రోజు. రాజకీయంగా తెలంగాణ పతాకం రెపరెపలాడిన రోజు. ఈ సారి ఈ పండుగ రెండు విధాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నది. రాష్ట్ర అవతరణం రోజున, రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కలిపి జరుపుకోవడం విశేషమైతే, ఈ అపురూప కలయికకు అమెరికాలోని డాలస్ వేదిక కావడం మరో విశేషం. తెలంగాణ పోరాటం ఈ గడ్డ మీద జరిగినా దేశ దేశాల్లోని తెలంగాణ బిడ్డలు చేపట్టిన సంఘీభావ కార్యక్రమాల అండదండలు అసామాన్యమైనవి. ఉద్యమానికి వారు కలిగించిన ఉత్తేజం అద్వితీయమైంది. తెలంగాణ ఎన్నారైల పోరాటదీప్తిని గౌరవించుకుంటూ డాలస్‌లో నిర్వహించిన భారీ సభ తెలంగాణకు ఓ మూలమలుపు. అదొక మహా సంరంభం. మహత్తర సందర్భం. విశ్వవేదికపై జరిగిన తెలంగాణ అలయ్ బలయ్. డాలస్ సభ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆత్మీయ నీరాజనాలెత్తింది. అమెరికాలోని పలు నగరాలతోపాటుగా ఇతర దేశాల నుంచి పెద్దసంఖ్యలో వచ్చిన ఎన్నారైలు హాజరైన ఆ సభలో ఆయనకు లభించిన స్వాగత సత్కారాలు అపురూపమైతే, అద్భుతమైన రీతిలో ఆయన చేసిన ప్రసంగం ఓ మైలురాయిగా నిలుస్తుంది. తెలంగాణ మట్టి పరిమళాన్ని గుర్తు చేస్తూ 'జననీ జన్మభూమిశ్చ' అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు కేటీఆర్. మారిన పరిస్థితుల్లో మరో పోరాటానికి సన్న ద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ అభిమానుల్లో నూతనోత్సా హం కలిగించారు. 'తెలంగాణ గాలివాటంగా వచ్చిన రాష్ట్రం కాదు. సుదీ ర్ఘ యాతనలు, అమరుల త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించుకున్నం. సాధించుకున్న రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రస్థాయిలో నిలుపుకొన్నం. తెలంగా ణ విఫల రాష్ట్రం అవుతుందని, పాలించడానికి నేతలున్నారా అని గేలి చేసినవారే తమకు కూడా తెలంగాణలోని నేతల వంటి పాలకులుంటే బాగుండనే రీతిలో ప్రశంసలందుకున్నాం' అని గుర్తుచేశారు. కానీ, నేడు పరిస్థితి తారుమారైంది. మాయదారి హామీల మోసకారి పాలనలో రాష్ట్రం చీకట్లలోకి జారుకున్నది. ప్రజలు ఆగమాగమైపోతున్న రు. అవస్థలు పడుతున్నరు. కేసీఆర్ పాలన నాటి మంచిరోజులను పదే పదే గుర్తుచేసుకుంటున్నరు. ఈ నేపథ్యంలో కేటీఆర్ తన చల్లని మాటల తో



గుండెదిటవు కల్పించారు. తెలంగాణలో మళ్లీ వెలుగులు విరజిమ్మే రోజు ఎంతో దూరంలో లేదని కేటీఆర్ ఢంకా బజాయించారు. మరో మూడేండ్లలో మళ్లీ కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తీరుతుందని భరోసా కల్పించారు. బిడ్డ మళ్లీ తల్లి ఒడికి చేరుతుందని భావగర్భితంగా చాటిచెప్పారు. కేటీఆర్ తన ప్రసంగాన్ని రాజకీయాలకే పరిమితం చేయకుండా ఎన్నారైలతో బీఆర్ఎస్ అనుబంధాన్ని ప్రత్యేకంగా స్మరించుకున్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను, విశేషించి ఏఐని అందిపుచ్చుకోవాలని పిలుపునివ్వడం గమనార్హం. అంతేకాకుండా అటు అమెరికాతో పాటుగా దేశ దేశాల వలస విధానాల్లో వస్తున్న పెనుమార్పుల వల్ల తెలంగాణ బిడ్డలకు ఎదురవుతున్న సమస్యలనూ ప్రస్తావించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా బీఆర్ఎస్ ఎల్లవేళలా, అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణకు సేవచేయడం బరువు కాదని, అది తమ బాధ్యతని కేటీఆర్ చెప్పడం కొసమెరుపు

## విద్య హక్కా.. అమ్మకానికి కొనే వస్తువా?

ఒక దేశం పురోగతిని నిర్ణయించే అత్యంత కీలకమైన అంశం.. 'విద్య'. కానీ, ఆ విద్యే ఇప్పుడు పేదలపై పెనుభారం అవుతోంది. ప్రతి ఏడాది రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం అనగానే ప్రారంభమయ్యే ఫీజుల దండయాత్ర, నిబంధనలు లెక్కచేయని ప్రైవేట్ స్కూళ్ల వ్యవహారం ఒక క్రమంగా ఏర్పడిన విద్యా వ్యాపార మాఫియా రూపాన్ని స్పష్టంగా చూపుతోంది. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అసమర్థతతోనే కాదు, అమాయకత్వంతోనూ విలవిల్లాడుతున్నారు. సమాజం నడిచే దారిలో అంధకారపు గోడలా నిలిచిన ఈ విద్యా దోపిడీ ప్రభుత్వ అధికారుల మౌనంతో మరింత బలపడుతోంది. విద్యను వాణిజ్యమయ్యే చీకటి గుహల నుంచి వెలికి తీయాల్సిన బాధ్యత మనందరిదీ.

కేరళలో కోట్ల సంఖ్యలో లాటరీ టికెట్ల అమ్మకం.. ఎందుకో తెలుసా?

నిబంధనలు ఉన్నా, నిబంధించే వాళ్లే లేరనే అసహాయత తల్లిదండ్రుల కన్నీళ్లలో ప్రతిబింబిస్తోంది. 'విద్యా హక్కు చట్టం' ఉన్నా, ఆ హక్కు కేవలం పుస్తకాలకే పరిమితమైంది. ప్రస్తుతం విద్య, హక్కుగా కాకుండా, ధనవంతులకు మాత్రమే దక్కే విలాస వస్తువుగా మారిపోయింది. ఈ నేపథ్యంలో, ప్రశ్నించాల్సిన సమయం ఇదే.. ప్రజలు మేలుకోవాల్సిన వేళ ఇదే. విద్యను వాణిజ్యపు చీకటి గుహల నుంచి వెలికితీయాల్సిన బాధ్యత మనందరిదీ. ఎందుకంటే.. విద్య విక్రయించేది కాదు %-% వికాసించాల్సింది! ఈ తతంగం ప్రతియేటా పునరావృతమవుతూనే ఉంది. దీన్ని తక్షణం చట్ట పరంగా, ప్రజాపరంగా, నైతికంగా అణిచివేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆర్థిక శక్తిలో 4వ స్థానం గొప్పదే.. కానీ
పునరావృతమవుతున్న విద్యా దోపిడీ..

కేవలం విద్యా సంవత్సర ప్రారంభంలో కొద్ది రోజుల పాటు మాత్రమే విద్యార్థి సంఘాలు నిరసనలు చేస్తూ కనిపిస్తాయి. అవి చాలావరకు సంక్షిప్త నిరసనలూ, తాత్కాలిక ఒప్పంద చలనాలుగా మారిపోతూ, మౌలికంగా వ్యవస్థను ఎదిరించలేకపోతున్నాయి. తల్లిదండ్రుల ఆర్థిక బంధనాలు, నిస్సహాయత ఇవన్నీ కలిసి ఒక నాటకంలా ప్రతి సంవత్సరం జరుగు తున్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండటంతో, ప్రైవేట్ యాజమాన్యాల ఇష్టారాజ్యమే చెల్లుతోంది. నాణ్యతా ప్రమాణాలెరుగని స్కూల్లు ఒలింపియాడ్, టెక్నో, ఈ-టెక్నో, ఇంటర్నేషనల్ వంటి ఆర్భాట పదాలతో తల్లిదండ్రులను మభ్యపెడుతూ, తమ పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫామ్స్, రవాణా ఫీజులు, స్టేషనరీని అధిక ధరలకు విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్నాయి. ప్రతి సంవత్సరం ఈ అన్యాయపు తతంగం ఒక నిశ్చల దృశ్యంగా పునరావృతమవుతూనే ఉంటుంది. సమాజంలో




మేధావులు, మానవ హక్కుల వేత్తలు నిర్లక్ష్యం చేయడం వల్ల ఫీజు దోపిడీ ఎటువంటి అడ్డుకట్ట లేకుండా విస్తరిస్తోంది. ఇది ఒక 'విద్యా అత్యాచారం' మాత్రమే కాదు. సమాజ హక్కుల పట్ల నిర్లక్ష్యం, ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనం.

ఇది వెన్నుపోటు కాదు.. చీకటి అధ్యాయానికి ముగింపు దినం!
విద్య హక్కా.. అమ్మకానికి కొనే వస్తువా?

విద్య, ఆర్థిక సామర్థ్యంగా కొనుగోలు చేసే వస్తువు కాదు. ఇది ప్రతి పౌరుడి మౌలిక హక్కు. మన భారత రాజ్యాంగం ఆర్టికల్ 21ద్వారా 6%-%14 ఏళ్ల పిల్లలందరికీ ఉచిత, తప్పని సరి విద్యను హామీ ఇస్తోంది. అయినా, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది కేవలం 'కాగితపు హక్కు'గా మిగిలిపోతోంది. ప్రత్యేకించి తెలంగాణలో ప్రతీ విద్యా సంవత్సరం ప్రారంభం వేళ ప్రైవేట్ పాఠశాలలు చేసే ఫీజు దోపిడీ, నిబంధనల ఉల్లంఘన, అధిక ధరల పుస్తకాలు, యూనిఫాంల పేరుతో జరుగుతున్న వ్యాపారం ఇవన్నీ మౌలిక విద్యా హక్కుకే సవాలు విసురు తున్నాయి. ఈ పరిస్థితులపై స్పందించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వం విద్యను వాణిజ్య మాఫియాల చేతుల్లో పెట్టేసినట్టే. నాణ్యత, సమానత్వం, సామర్థ్యానికి బదులు ఇప్పుడు స్కూల్ ఎంపిక 'ధన సామర్థ్యం' ఆధారంగా మారిన దుస్థితి ఏర్పడింది. దీన్ని ప్రశ్నించకపోతే, ఆర్థికంగా వెనుక బడిన తరగతులు విద్య నుండి పూర్తిగా తప్పించబడే ప్రమాదం ఉంది. విద్యను హక్కుగా కాక, ఖరీదైన వస్తువుగా మారుస్తున్న ఈ వ్యవస్థపై చర్చలు జరగడం లేదు.

ఈ రైతులు అలుపెరగని బాటసారులు..

ప్రభుత్వ నియంత్రణ అవసరం!


తెలంగాణలో ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీ, నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా, నిస్సహాయంగా వ్యవ హరిస్తోంది. అనుమతుల లేకుండా ఫీజుల వసూలు, గుర్తింపు నిబంధనల ఉల్లంఘనపై చర్యల్లో వైఫల్యం కనిపిస్తోంది. అధికారులు జారీ చేసిన నోటీసులు అమలుకాక, డీఈఓ, ఆర్‌జేడీ స్థాయిలో పర్యవేక్షణ తక్కువగా ఉంది. ప్రభుత్వ పాఠశాలలు బలహీనంగా ఉండటంతో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలవైపు మొగ్గుతున్నారు. మౌలిక వసతులు, బోధన నాణ్యత, భద్రతలో ప్రభుత్వ పాఠశాలలు పోటీ చేయలేకపోతున్నాయి. ప్రభుత్వం విద్యను హక్కుగా కాపాడకుండా, వాణిజ్య వస్తువు గా మలచడంపై విమర్శలు వస్తున్నాయి. 2017లో ఏర్పాటైన నివేదికలు అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అధిక ఫీజుల నియంత్రణకు పూర్తి అధికారాలతో కమిషన్ ఏర్పాటు చేయాలి. విద్యాహక్కు చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలి. ప్రభుత్వ పాఠశాలలను బలపరచాలి. పాఠశాలలపై పబ్లిక్ ఆడిట్, పారదర్శకత పెంచాలి. ప్రత్యేక విద్యా మానిటర్‌లతో పాటు డీఈఓ, ఆర్‌జేడీలు పర్య వేక్షణను పటిష్టంగా నిర్వహించాలి. తరచూ ఆడిట్‌లు, ఫీజు సమీక్షలు జరపాలి. ఫీజు లెక్కలను ప్రతినెలా బ్యాలెన్స్ షీట్ రూపంలో ప్రభుత్వానికి అందించేలా చేయాలి. అన్ని జిల్లాల్లో ప్రత్యేక ఫిర్యాదుల కేంద్రాలు, ఆన్‌లైన్ పోర్టల్ ఏర్పాటు చేయాలి. పేరెంట్ ఆన్ బోర్డింగ్ కమిటీలు ఉండాలి. ఉల్లంఘనలు, దోపిడీపై శిక్షార్హ చర్యలు, లైసెన్స్ రద్దు చేపట్టాలి. విద్యారంగానికి ప్రత్యేక న్యాయవ్యవస్థ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ బాధ్యత విషయంలో ప్రజా ఉద్యమం, న్యాయ ఒత్తిడి, శాసన మార్గాల ద్వారా ఒత్తిడి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## నిరుపేదలకు బాసటగా.సిఎం రిలీఫ్ ఫండ్ .



ఆత్మకూరు మే 3. : నిరుపేదలకు బాసటగా సిఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేల్పనూరు గ్రామం నందు నియోజకవర్గానికి చెందిన 24 మంది వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.16,45,960/- లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి చికిత్స కోసం, అనంతర సహాయం కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. ఈసందర్భంగా చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## కామాక్షి ఇంటవిరబూసిన బ్రహ్మ కమలాలు.



పీలేరు : కామాక్షిఇంటవిరబూసిన బ్రహ్మ కమలాలుమదనపల్లి లోనికామాక్షి కుటుంబ సభ్యులైన శారదా రామనారాయణకుటుంబ ఆవరణంలోబ్రహ్మ కమలాలమొక్కను పెంచారుఆ మొక్కతీగ రూపంలో శనివారంరాత్రి బ్రహ్మ కమలాలు విరబూసాయి. బ్రహ్మ కమలాల పుష్పాలను చూడటానికి చుట్టుపక్కల నివాసంఉండేవారుఅధిక సంఖ్యలోబ్రహ్మ కమలాలనుచూసి ప్రకృతిలోభగవంతుని సృష్టిఅని పూజలుకూడా చేశారు. కామాక్షిఇంట శారదాదంపతులు కుటుంబసభ్యులు బ్రహ్మ కమలాలనుచూసి ఆనందం వ్యక్తం చేస్తూ భగవంతునికి సమర్పించారు. ఈ బ్రహ్మ కమలాలు రాత్రిపూట విరబూయడం ప్రత్యేకత.

## సాక్షి, యన్టివి లు అసత్య ప్రసారాలను మానుకోవాలి :- తెదేపా




పత్తికొండ : సాక్షి, యన్టివి లు అసత్య ప్రసారాలు చేస్తున్నాయని, అసత్య ప్రసారాలు మానుకోవాలి తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని దూదుకొండ గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ అప్పుల బాధలతో ఆత్మహత్యాయత్నం కి పాల్పడితే, కూటమి నాయకుల వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నంకి పాల్పడ్డాడని సాక్షి, యన్టివి

### ఛానల్ లు ప్రసారం చేయడాన్ని ఖండించారు.

విలేఖరులు నిజానిజాలు తెలుసుకొని ప్రసారం చేయాలని హితవు పలికారు. నిజానిజాలు తెలుసుకోకుండా కూటమి నాయకులు పై అసత్య కథనాలు ప్రసారం చేయడం సిగ్గుచేటన్నారు. సాక్షి ఛానల్ కు ఏదో ఒక అబద్ధపు కథనాలు ప్రసారం చేయడం అలవాటు చేసుకున్నారని, రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి శవాలతో రాజకీయం చేయడం అలవాటైందన్నారు. యస్టి సెల్ నాయకుడు సోమ్లు నాయక్ మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ ఆన్లైన్ యాప్ ల ద్వారా మట్కా, క్రికెట్ బెట్టింగ్ వ్యసనాలకు అలవాటు పడ్డాడని, అప్పుల పాలై ఆ అప్పులు తీర్చలేక ఆత్మహత్య యత్నం చేశాడని తెలిపారు. పోలీసుల దర్యాప్తు లో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహర్ చౌదరి, కడవల సుధాకర్, పర్ల శ్రీనివాస్, చందోలి రంగప్ప, చక్రాల రాజు, బిటి గోవిందు, శ్రీనివాసులు గౌడ్, పెద్దహుల్తి తిప్పన్న, మండలానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల మహాసభలను జయప్రదం చెయండి :- ఏపీ జిఈఎ




పత్తికొండ :- ఈనెల ఐదవ తేదిన విజయవాడలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పత్తికొండ తాలూకా అధ్యక్షుడు రియాజ్ భాష, ట్రెజరర్ దివాకర్ లు పిలుపునిచ్చారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పత్తికొండ తాలూకా కార్యాలయంలో వారు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్సి ఏర్పాటులో జాప్యం చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం జిపిఎస్ , పిఆర్సి ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర మహాసభల్లో చర్చిస్తామని వారు తెలిపారు. కావున ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ మహా సభలకు భారీగా తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీజీఈఏ పత్తికొండ తాలూకా సంఘం ప్రతినిధులు, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మినుములు, శనగల వ్యాపారి టంగుటూరి శ్రీనివాసులు పై పాణ్యం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు



నంద్యాల : నంద్యాల జిల్లా, పాణ్యం మండలం, మద్దూరు గ్రామంలో శనగల, మినుముల వ్యాపారి టంగుటూరి శ్రీనివాసులు 8,42,350/- రూపాయలు ఇవ్వకుండా మోసం చేయడమే కాకుండ బెదిరింపులకు పాల్పడటంపై మద్దూరు నివాసి కొప్పెర స్వామిదాస్ కుమారుడు సతీష్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు పాణ్యం పోలీస్ స్టేషన్లో చీటింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె సతీష్ కుమార్ మాట్లాడుతూ తాము ఇచ్చిన పిర్యాదు మేరకు స్పందించిన పాణ్యం పోలీసులు భారతీయ న్యాయ సంహిత 2023 ప్రకారం సెక్షన్ల 318(4), 351(2) క్రింద మరియు ఎస్.సి అట్రాసిటీ యాక్ట్ 1989 ప్రకారం సెక్షన్ 3(1)(ఆర్), 3(1)(ఎస్), 3(2)(వి.ఎ)ల క్రింద ఎఫ్.ఐ.ఆర్ నం. 55/2025, తేదీ : 02.06.2025 గా నమోదు చేసినట్లు అందుకు గాను సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా అడ్వకేట్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తక్షణమే విచారించి బాధితులకు న్యాయం చేయాలని, మద్దూరులో నివాసముంటున్న మొహమ్మద్ రఫీక్ అనే టీచర్ కు కూడా 4,75,000/- డబ్బులు ఇవ్వాలని, మరింతమంది బాధితులు స్టేషన్ ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. తమ వంతుగా గౌరవ న్యాయస్థానంలో న్యాయ సహాయం కూడా అందిస్తామని తెలిపారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ మోసపూరిత వ్యాపారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వారిపై తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్, రఫీక్, మౌళి భాష, సంజీవ్ కుమార్, అడ్వకేట్ రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు సిటీ : యోగా తో వేసి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు రాక్ గార్డెన్ వద్ద నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో దాదాపు వెయ్యి మంది యోగభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జూన్ 21 వ తేది నిర్వహిస్తున్న ప్రపంచ యోగా దినోత్సవంలో కర్నూలు జిల్లా లో 10 లక్షల మంది



పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. యోగాంధ్ర లో భాగంగా ఇప్పటికే మాస్టర్ ట్రైనర్లు, ట్రైనర్ లకు శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయన్నారు..ప్రస్తుతం గ్రామ స్థాయిలో పోటీ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.. ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతాలలో యోగా నిర్వహించాలనే థీమ్ లో భాగంగా ఈరోజు ఓర్వకల్లు రాక్ గార్డెన్ వద్ద యోగా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు.. జూన్ 12 వ తేదీన కొండారెడ్డి బురుజు వద్ద, జూన్ 18 వ తేదీన మంత్రాలయం లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.. అదే విధంగా 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో జూన్ 17వ తేదీన కర్నూలు లో యోగా కార్యక్రమం నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యం చాలా బాగుంటుందన్నారు.. ప్రతి ఒకరు యోగా చేసి ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు.. ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని జిల్లా లో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21 వ తేదీన వైజాగ్ లో నిర్వహించనున్న యోగా దినోత్సవం కార్యక్రమానికి




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పాల్గొంటున్నారన్నారు.. ప్రతి రోజు కొంత సమయాన్ని యోగాకు కేటాయించడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. యోగా గురించి దేశంలో ఉన్న ప్రజలందరికీ తెలియజేయాలి, అందర్నీ యోగాలో భాగస్వామ్యులు చేయాలనే ఉద్దేశ్యంతోనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్, యోగా గురువులు ముని స్వామి, విజయ్ కుమార్ ఆధ్వర్యంలో యోగా ప్రోటోకాల్ ప్రకారం దాదాపు గంట సేపు యోగాసనాలు వేయించారు.. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ ముంతాజ్ బేగం, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఓర్వకల్లు

## ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేయండి.

(ఋణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలి)

(జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా)

నంద్యాల, : జిల్లాలో ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి పీఎం సూర్య ఘర్ పథకం అమలుపై ఏపీఎస్పీడీసీఎల్ ఇంజనీర్లు, ఎనర్జీ అసిస్టెంట్లతో వీడియో కాన్ఫరెన్స్




ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకం క్రింద నమోదు చేసుకున్న దరఖాస్తులలో 458 దరఖాస్తులు కన్వర్ట్ అయి సంబంధిత వెండర్ నుండి కమీషనింగ్ కు వెళ్లాయన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 97 వేల మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సూర్యఘర్ సోలార్ ప్యానల్స్



కనెక్షన్ కోసం పేర్ల నమోదు చేసుకున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలు మినహా పిఎం సూర్య ఘర్ పథకం క్రింద దాదాపు 20 వేల మంది రిజిస్టర్ చేసుకోవడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ అయి కన్వర్ట్ కింద ఉన్న 1513 దరఖాస్తులను కమీషనింగ్ ఈనెలాఖరిలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులలో మరో 1513 దరఖాస్తులు కమీషనింగ్ కోసం వెండర్ కు రావాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను కమీషనింగ్ చేసేందుకు వెండర్లు చర్యలు తీసుకునేలా ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మిగిలిన దరఖాస్తులను త్వరితగతిన వెండర్ వద్దకు కమీషనింగ్ కు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు బ్యాంకుకు అనుసంధానం చేసి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 27 బ్యాంకులకు 27 గ్రామాలు కేటాయించి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకొని రావాలని ఎనర్జీ అసిస్టెంట్లను కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకుల ద్వారా అందజేసే రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా పాండురంగాపురం గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని పిఎం సూర్య ఘర్ పథకం క్రింద తీసుకొని రావాలన్నదే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో



## ప్రజలకు వెన్నుపోటు పొడిసింది జగన్ రెడ్డే

(వెన్నుపోటుకు మారుపేరు వైసీపీ)

(గొడ్డలిపోటు దినం కూడా జరుపుకోండి)

(శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి )



ఆత్మకూరు వైసిపి అరాచక పాలన నుంచి విముక్తి పొందిన రోజు జూన్ 4..జగన్‌రెడ్డి విధ్వంసకర పాలనతో విసిగిన ప్రజలు నరకాసురుడి పాలన నుంచి విముక్తి కోసం ఓటు రూపంలో తీర్పు ఇచ్చిన రోజు అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. నిజానికి ఈ రోజును ప్రజలు దీపావళిగా జరుపుకోవాలి. కానీ, వైసీపీ నాయకులకు ప్రజా తీర్పు వెన్నుపోటులా కనిపిస్తోందంటే ప్రజాస్వామ్యం పట్ల వైసీపీ పార్టీకి ఎంత గౌరవం ఉందో స్పష్టమవుతోందన్నారు. మద్యపాన నిషేధం అనే బూటకపు హామీతో అధికారంలోకి వచ్చి కల్తీ మద్యంతో 30,000 మంది అక్కచెల్లెమ్మలకు పసుపు-కుంకుమ దూరం చేసి వెన్నుపోటు పొడిచింది మీరు కాదా అని ప్రశ్నించారు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామని ఉద్యోగులను మోసం చేసి వెన్నుపోటు పొడిచింది ఎవరు? జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని యువతను మోసం చేసి వెన్ను పోటు పొడిచింది ఎవరు? అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంచుతామని ఐదేళ్ల పాటు ప్రజలను మోసం చేసి వెన్నుపోటు పొడిచింది ఎవరు? ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తానని మహిళలను వెన్నుపోటు పొడిచింది ఎవరు? అని ప్రశ్నించారు. ల్యాండ్, ఇసుక, మైనింగ్, మద్యం స్కామ్‌ల నుంచి ప్రజల దృష్టిని మళ్లించ డానికి, ప్రజాహితంగా సాగుతున్న కూటమి పాలనను చూసి ఓర్చుకోలేక నిత్యం ఏదో ఒక డ్రామాతో, డ్రామా ఆర్టిస్టులతో ప్రజాక్షేత్రంలో చచ్చిపోయిన పార్టీని బతికించు కోవడానికి జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. ప్రజలు ఛీకొట్టినా వైసీపీ అధినేతకు, నాయకులకు బుద్ధి రావడం లేదు. గొడ్డలి పోటు దినం, సొంత చెల్లి-తల్లిని గెంటేసిన దినం, అమ్మ మీద కేసు పెట్టిన దినం ఎప్పుడు జరుపుకుంటారో కూడా వైసీపీ నాయకులు ప్రజలకు చెప్పాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి హితవుపలికారు.

## మహనీయుల ఆశ్రయం జీవితానికి చరితార్థం చేకూరుస్తుంది

### డాక్టర్ మల్లు వేంకట రెడ్డి




దేవనకొండ (రూరల్) : మహనీయుల ఆశ్రయం ఉత్తమ మార్గాన నడుచుటకు, ఉన్నత లక్ష్యానికి చేరుకోవడానికి తోడ్పడి జీవితానికి చరితార్థం చేకూరుస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో దేవనకొండ మండలం, తెర్నేకల్ గ్రామంలోని శ్రీ కొండ మాధవ స్వామి దేవస్థానం నందు ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ యం. అరుణ్ కుమార్ మాట్లాడుతూ సమాజాన్ని ఐకమత్యంగా ఉంచి ధర్మ మార్గాన నడిపించేది ధార్మిక కార్యక్రమాలేనని ఇటువంటి కార్యక్రమాలు జనులందరూ ఆదరించాలని పిలుపునిచ్చారు. తదనంతరం ధార్మిక ప్రవచకులు బత్తల సుంకయ్య శ్రీమద్రామాయణంపై ప్రవచించారు. స్థానిక భజన మండలి చేసిన భజనలు భక్తులను తన్మయపరిచినది. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ బూడిదిన్నె మధు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.టీ.సీ. ఎన్. శ్రీనివాసులు, ఆలయ ధర్మకర్త కొండగేరి శ్రీరాములు, బోయ చెన్నప్ప, సగర సంగం అధ్యక్షులు గడ్డం నాగరాజు, భజన మండలి అధ్యక్షులు కె. మురళి, మాల రాజు, మొండి పెద్ద మాదన్న, మూకి నాగేంద్ర, పూజారి మాదన్న, మాల పెద్దయ్య, మూలింటి మాదన్న, గుర్రాల లక్ష్మన్న, పాల్గొన్నారు. వడ్డె తిమ్మప్ప,దుమ్ము హనుమంతు,శ్రీ శివయోగి సిద్ధరంగ లింగేశ్వర శివాచార్య స్వామి శిష్య బృందంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మూతపడిన ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించాలి.




దేవనకొండ : కర్నూలు జిల్లా దేవనకొండ మండల కేంద్రంలో మూతపడిన ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని పునఃప్రారంభించాలని, అఖిల భారత విద్యార్థి సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేయాలని, మండలంలో ఉన్న సంక్షేమ వసతి గృహాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, సకాలంలో వసతి గృహాల విద్యార్థులకు ట్రంక్ పెట్టెలు, దుప్పట్లు పంపిణీ చేయాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు మండల సమితి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో దేవనకొండ మండల తహశీల్దార్ ప్రసాద్ రాజు కి విద్యార్థులతో కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్, మండల అధ్యక్షులు మధు, నాయకులు భరత్,ఈశ్వర్,అనిల్, ఏ ఐ వై ఎఫ్ మండల అధ్యక్షులు రామాంజనేయులు, నాయకులు నరేష్ తదితరులు ఉన్నారు.

## టీబీ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి గల్ల పరీక్ష నిర్వహించాలి




సత్యవేడు :,టిబి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి గల్ల పరీక్ష నిర్వహించాలని జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్ కోరారు.మంగళవారం సత్యవేడు మండలం దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో టిబి ముక్తభారత్ అభియాన్పై వంద రోజులు కార్యక్రమంపై ఆయన జిల్లా టిబి అధికారులతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా వైద్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చి అవగాహన కల్పించారు. మే 19న ప్రారంభమైన టిబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం ఆగస్టు 23 వరకు కొనసాగుతుందన్నారు.ఇందులో భాగంగా అనుమానాస్పద టీబీ కేసులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా పొగతాగే వారు, కోమార్బిడిటీ కండిషన్స్ ఉన్నవారు,గాలి వెలుతురు సక్రమంగా సోకని గృహ సముదాయములో ఉండే వారిని గుర్తించి గల్ల పరీక్షలు నిర్వహించాలని సూచించారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు.గల్ల పరీక్షలో వ్యాధి నిర్ధారణ వారికి వెంటనే వైద్య చికిత్స అందించాలన్నారు.తదనంతరం వైద్యులు, ఏఎన్ఎంలు,ఎంఎల్ హెచ్పిలు,ఆశా వర్కర్లు,వైద్య సిబ్బంది తదితరులు టిబీ అంతం మనతోనే నినాదంతో ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాసుకుప్పం ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం,ఎస్టిఎల్ఎస్ బాలశివ,ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# నాట్యమే శ్వాసగా..





నృత్యం అంటే ఆమెకు ప్రాణం. ఎంతంటే... 160 కిలోమీటర్ల దూరం ప్రయాణించి అభ్యాసం చేసేటంత. ఇప్పుడు ఉన్నతోద్యోగిగా బాధ్యతలు నిర్వరిస్తూ... కళాకారిణిగానూ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు వెంట్రాప్రగడ వాణీభవాని. తన అడుగుజాడల్ని అనుసరిస్తూ, చిన్నవయసులోనే ప్రతిభను ప్రదర్శిస్తున్న కుమార్తెకు మార్గదర్శిగా నిలుస్తున్న ఆమె "నృత్యం జీవితాంతం కొనసాగించాల్సిన ఒక తపస్సు" అంటున్నారు. తన నృత్య ప్రయాణం గురించి, అభిరుచుల గురించి, నృత్యం వల్ల కలిగే ప్రయోజనాల గురించి 'నవ్య'తో ఆమె సంభాషించారు. "నృత్యం... సమాహార కళ. అంటే అనేక కళా రూపాల సమ్మేళనం. సంగీతం, సాహిత్యం, (పాత్రల) మానసిక శాస్త్రం, రంగాలంకరణ... ఇంకా ఎన్నో కలిస్తేనే నృత్యం. అలాంటి కళతో నాకు బాల్యంలోనే పరిచయం ఏర్పడింది. క్రమంగా అది నా జీవితంతో పెనవేసుకుపోయింది. నేను ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఒక స్కూల్‌లో చదువుతున్నప్పుడు మాకు డ్యాన్స్ క్లాస్ ఉండేది. టీచర్లు కూడా నన్ను బాగా ప్రోత్సహించేవారు. కానీ అప్పట్లో నేను తీసుకున్నది పరిపూర్ణమైన శిక్షణ అని చెప్పలేను. అభ్యాసం మాత్రం కొనసాగిస్తూనే వచ్చాను. అయితే నృత్యం పట్ల నాకు శ్రద్ధ, భక్తి, ఎలాగైనా నిష్ణాతురాలు కావాలనే పట్టుదల కలిగించినది... కళాతపస్వి కె.విశ్వనాథ్‌గారి 'స్వర్ణకమలం' సినిమా. కొన్నేళ్ళ తరువాత ఆయన సమక్షంలోనే అరంగేట్రం (రంగప్రవేశం) చేయడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తాను. కానీ మధ్యలో చాలా పరిణామాలు చోటు చేసుకున్నాయి.

## అది గొప్ప ఆరంభం

ఇంటర్ చదవడానికి హైదరాబాద్ వచ్చాను. నల్లకుంటలో మా అమ్మమ్మగారి ఇంట్లో ఉండేదాన్ని. అక్కడ సుప్రసిద్ధ నాట్య గురువు మద్దాళి ఉషాగాయత్రి గారి దగ్గర చేరాను. ఒకవైపు ఇది కొనసాగుతూ ఉండగా... మా నాన్నగారు హఠాత్తుగా మరణించారు. ఆయన రెవెన్యూ శాఖలో పని చేసేవారు. కారుణ్య నియామకం కింద ఆయన ఉద్యోగం నాకు ఇచ్చారు. దాంతో కరీంనగర్‌లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టాల్సి వచ్చింది. అప్పటికి నాకు పంతొమ్మిదేళ్ళు. నా నాట్యాభ్యాసం ఆగిపోయే పరిస్థితి వచ్చింది. కానీ ఎలాగైనా కొనసాగించాలని అనుకున్నాను. అప్పుడు మా తల్లిగారు, సోదరి నాకు చాలా మద్దతుగా నిలిచారు.. నిష్ణాతులైనవారి దగ్గరే విద్య నేర్చుకోవాలని నా తపన. ఈ విషయం మా గురువుగారితో మాట్లాడాను. ఆమె ప్రోత్సాహంతో... వారాంతాల్లో కరీంనగర్ నుంచి 160 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్ వచ్చి నృత్యాభ్యాసం చేసేదాన్ని. కొన్నాళ్ళకు హైదరాబాద్‌లో పౌర సరఫరాల శాఖలో ఖాళీలు ఉన్నాయని తెలిసింది. దరఖాస్తు చేసుకొని... రెవెన్యూ శాఖ నుంచి ఆ శాఖలోకి మారి, హైదరాబాద్ వచ్చేశాను. అవసరమైన వనరులు సమకూర్చుకున్నాక, నా ఇరవయ్యారో ఏట... హైదరాబాద్ రవీంద్రభారతిలో... కె.విశ్వనాథ్‌గారు, ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్‌గారు తదితరుల సమక్షంలో నా రంగప్రవేశం ఘనంగా జరిగింది. నృత్య కళాకారిణిగా నాకు గొప్ప ఆరంభాన్ని అందించింది. నా అభిరుచి గురించి నా భర్త భరణికి, నా అత్తింటివారికి ముందుగానే చెప్పాను. వారు దాన్ని ఆమోదించారు. వారి ప్రోత్సాహం లేకపోతే ఉద్యోగ బాధ్యతలను, కళాభిరుచిని సమాంతరంగా కొనసాగించడం సాధ్యమయ్యేది కాదు.

## అనన్య కృషి

మా అమ్మాయి నూతన అనన్య కూడా నా గురువు ఉషాగాయత్రి గారి దగ్గరే శిక్షణ పొందుతోంది. ఇప్పుడు తన వయసు పధ్నాలుగేళ్ళు. తనకు బాల్యం నుంచి సంప్రదాయ నృత్యం అంటే ఆసక్తి ఎక్కువ. అనేక ప్రదర్శనలు ఇచ్చింది. ఆరేళ్ళ వయసులో 'గోదా కళ్యాణం'లో చిన్న గోదాదేవి, 'శివభక్త మార్కండేయ'లో మార్కండేయుడు లాంటివి వీటిలో ఉన్నాయి. మా అమ్మాయి నాతో కలిసి రవీంద్ర భారతిలో 'అలమేలు మంగ... హరి అంతరంగ' అనే నృత్య నాటికను ప్రదర్శించింది. తల్లి, కుమార్తె కలిసి చేసిన అరుదైన సంప్రదాయ నృత్యంగా ఇది ప్రశంసలు పొందింది. 2022-23లో... 'సెంటర్ ఫర్ కల్చరల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్' (సిసిఆర్‌టి) నుంచి 'కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్' (సిటిఎసఎసఎస్) కింద తెలంగాణ నుంచి ఉపకార వేతనం పొందిన 15 మంది డ్యాన్సర్లలో అనన్య కూడా ఉంది. శ్రీమద్భగవద్గీతలోని మొత్తం 700 శ్లోకాలను పూర్తిగా కంఠస్థం చేసింది. ఈ నెల 18న నిర్వహించిన పరీక్షలో గెలిచి... మైసూరు అవధూత దత్తపీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా బంగారు పతకాన్ని, సర్టిఫికెట్‌ను అందుకుంది. నేను ప్రస్తుతం తెలంగాణ పౌరసరఫరాల శాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. కూచిపూడి నృత్యరీతిలో 'బి హై గ్రేడ్'కు ప్రసారభారతి నన్ను అప్‌గ్రేడ్ చేసి గౌరవించింది. అవకాశం వచ్చినప్పుడల్లా నర్తకిగా నా అభినయాన్ని ప్రదర్శిస్తున్నాను. దీనికి మా శాఖ అధికారుల ప్రోత్సాహం కూడా ఎంతో ఉంది. మా అమ్మాయి నూతన అనన్యకు నాట్యంలో ఇతర అంశాల్లోనూ తర్ఫీదు, ప్రోత్సాహం అందిస్తున్నాను.

## పర్యావరణ పరిరక్షణ కూడా...

నాకు గార్డెనింగ్ ఇష్టం. మా ఇంటి టెర్రస్ మీద తోట పెంచుతున్నాను. పర్యావరణ పరిరక్షణ, ప్రకృతిని, పక్షులను కాపాడడం, పరిరక్షించడం గురించి ప్రచారం చేసి, అవగాహన కల్పించడం కోసం నేను, మా అమ్మాయి కృషి చేస్తున్నాం. రోజూ మా వంటింటి బాల్కనీకి 25-30 పక్షులు వస్తాయి. వాటికి నీరు, తృణధాన్యాలు అందిస్తూ, వాటి కిలకిలారావాలను విని ఆనందించడం ఎన్నో ఏళ్ళుగా అలవాటైపోయింది. "వీటన్నిటికీ మీకు తీరిక ఎక్కడుంటుంది?" అనే ప్రశ్న నాకు తరచూ ఎదురవుతూ ఉంటుంది. ఎలాంటి ఒత్తిడి లేకుండా చేయడానికి, చేస్తున్న ప్రతి పనిని ఆస్వాదించడానికి కారణం... నృత్యమే. నృత్యకళాకారులకు శరీరాన్ని, మనస్సును బ్యాలెన్స్ చేసుకోవడం అలవాటైపోతుంది.. వేదిక మీద ఏమాత్రం తడబడినా దాని ప్రభావం ప్రదర్శన మీద పడుతుంది. రసాభాస అవుతుంది. కాబట్టి ప్రతి క్షణం అప్రమత్తతతో, ఏకాగ్రతతో ఉండాలి. దీనివల్ల ప్రతి పనీ పరిపూర్ణతతో చేయడం అలవాటైపోతుంది. అది నా ఉద్యోగ జీవితానికి కూడా ఎంతో ఉపకరిస్తోంది. చిన్నప్పుడు నృత్యం నేర్చుకొని, మధ్యలో మానేసినవారు ఎంతోమంది ఉన్నారు. వారికి నేను ఇచ్చే సూచన ఏమిటంటే... మళ్ళీ ప్రారంభించండి. అప్పుడు మీలో కలిగే మార్పు మీకు ఆశ్చర్యాన్నే కాదు, ఆనందాన్నీ ఇస్తుంది."

## నర్తనం... ఎన్నిటికో దోహదం

నృత్యం వల్ల అపారమైన ప్రయోజనాలున్నాయి. ఇది కదలికల ద్వారా చేసే ధ్యానం లాంటిది. అర్థంతో, లయతో కదలికలను సమన్వయం చేసుకోవాలి. అదే సమయంలో భంగిమలను సరిగ్గా ప్రదర్శించగలగాలి. దీనివల్ల ఏకాగ్రత పెరుగుతుంది. దైవసంబంధమైన కీర్తనలను, గీతాలను నేర్చుకోవడం, వాటి అర్థాలను తెలుసుకోవడం, ఆ భావాలను ప్రదర్శించడం కూడా ధ్యానాన్ని అభ్యసించడం లాంటిదే. సంప్రదాయ నృత్య రూపకల్పనలో కుడివైపు, ఎడమవైపు కదలికలు ఉంటాయి. దీనివల్ల మెదడులోని ఇరు భాగాలనూ సమానంగా ఉపయోగించగలిగే సామర్థ్యం కలుగుతుంది. జీవన నైపుణ్యాలమీద దీని ప్రభావం ఉంటుంది. నృత్యం అంటే శరీరం, ఆత్మల కలయిక. అది యోగ సూత్రాల సమగ్రతను ప్రతిఫలిస్తుంది. దుస్తులు, ఆభరణాలు, మేకప్, రంగాలంకరణతో సహా నృత్యంలో అనేక అంశాలు భాగంగా ఉంటాయి. వీటన్నిటికీ సమయాన్ని ఖర్చు చెయ్యాలి. దానికి ఎంతో ఓపిక కూడా కావాలి. ప్రస్తుత తరం పిల్లల్లో అసహనం తరచుగా కనిపిస్తోంది. నృత్యభ్యాసం దాన్ని నివారిస్తుంది. అలాగే నాట్య కళారంగంలో పెద్దలకు, గురువులకు గౌరవం ఇవ్వడం తప్పనిసరి సంప్రదాయం. అది నిజ జీవితంలోనూ అలవాటవుతుంది.

# అమ్మ సంకల్పమే ఆసరాగా..



ఒక తల్లి సంకల్పం డౌన్ సింద్రోమ్‌తో పుట్టిన కూతురికి మరో జన్మనిచ్చింది. చదువు చెప్పి... ఆత్మవిశ్వాసం నింపి... ఆమె అభిరుచినే వ్యాపారంగా మార్చేలా తీర్చిదిద్దింది. ఇప్పుడు లెక్కకు మించిన ఆర్డర్లతో... ఒక ప్రముఖ లిప్‌బామ్ బ్రాండ్‌గా ఆ కంపెనీ అవతరించింది. కూతురు అనసూయ శర్మ విజయవంతమైన ప్రయాణం... ఆమె తల్లి అరితా పెర్సాడ్ మాటల్లో... "మొదటి సంతానంగా అబ్బాయి పుట్టాక... అమ్మాయి కావాలనుకున్నాం. మా ప్రార్థనలు ఫలించి రెండో కాన్పులో నాకు అమ్మాయి పుట్టింది. ఇంట్లో ఆనందానికి హద్దులు లేవు. సంబరాలు చేసుకున్నాం. కానీ ఆ సంతోషం ఎంతోకాలం లేదు. మా అమ్మాయి అనసూయశర్మకు డౌన్ సింద్రోమ్ వ్యాధి ఉందని వైద్యులు నిర్ధారించారు. అది మా కుటుంబాన్ని కుదిపేసింది. దుఃఖంలో మునిగిపోయాం. తన భవిష్యత్తు తలుచుకొని చాలా బాధపడ్డాం. కొన్ని రోజుల తరువాత అనిపించింది... అన్నీ తెలిసిన మేమే ఇంతలా కుంగిపోతే లోకం తెలియని మా అమ్మాయి పరిస్థితి ఏంటని! బాధను పక్కన పెట్టేశాం. ఇక ఆలస్యం చేయలేదు. తనే నా లోకం అనుకున్నాను. సాధారణ పిల్లలకు దీటుగా పాపను పెంచాలని దృఢంగా సంకల్పించుకున్నాను. దేశ రాజధాని ఢిల్లీ మాది. అను పుట్టే సమయానికి నేను ఒక కార్పొరేటు కంపెనీలో మంచి ఉద్యోగం చేస్తున్నాను. బిజినెస్ పాఠాలు చెప్పేదాన్ని. తన కోసం ఉద్యోగం మానేశాను. కూతురు దిగులుతో నేను ఏమైపోతానో అని మావారు మొదట్లో ఆందోళన పడ్డారు. ఒక్కసారి బాధలో నుంచి బయటకు వచ్చాక... ఆయన మనసు కాస్త కుదుటపడింది.

## సవాళ్లు కొత్త కాకపోయినా...

కెరీర్‌లో ఉన్నత స్థానంలో ఉన్న ఒక మహిళగా ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాను. కానీ కూతురు విషయంలో ఎదురైన సవాలు నా జీవితంలోనే అతిపెద్దది. వ్యక్తిగతమైనది. 'భవిష్యత్తులో అను వేరొకరి సాయం లేకుండా జీవించగలదా? ఎదగాలంటే తనకు ఉన్న అవకాశాలేమిటి? ఈ సమాజం తనను ఎలా చూస్తుంది?' ఈ ప్రశ్నలు నాకు నిద్ర పట్టనిచ్చేవి కావు. ఈ క్రమంలో నేను, మావారు... అనులాగా డౌన్ సింద్రోమ్‌తో బాధపడుతున్న పిల్లలు, వారి కుటుంబాలను కలిశాం. మా పరిధిమేర లోతుగా వ్యాధి గురించి, వారికి ఇచ్చే శిక్షణ గురించి తెలుసుకున్నాం. ఎక్కడో చిన్న నమ్మకం కలిగింది... తను కూడా అందరిలా అద్భుతాలు చేయగలదని.

## యోగాతో మొదలుపెట్టి...

ముందుగా అనూకు యోగాను పరిచయం చేశాను. చిన్న చిన్నవాటితో మొదలై క్రమంగా క్లిష్టమైన ఆసనాలు నేర్పించాను. దానివల్ల శరీరంలో కదలికలే కాదు... క్రమశిక్షణ కూడా అలవడింది. ఏకాగ్రత కుదిరింది. స్కూల్లో చేర్పిస్తే... అక్కడ మళ్లీ సమస్యలు ఎదురయ్యాయి. చాలా నెమ్మదిగా రాసేది. లెక్కల్లో అయితే ఇంకా నిదానం. ఎంతో ఓర్పుతో ఒకటికి పదిసార్లు అనూతో చేయించాను. దాంతో నిదానంగా పుంజుకుంది. ఒక్కసారి తన మెదడులోకి వెళితే అలా గుర్తుండిపోతుంది. అదే తన బలం. 2020లో కరోనాతో అందరూ ఇళ్లకే పరిమితమైపోయారు. ఆ సమయంలో మా గ్యారేజీలో ఒక లెమనేడ్ స్టాండ్ ఏర్పాటు చేశాను. స్టాండ్ అంటే ఒక చిన్న కొట్టులాగా. అందులో నాణేల లెక్కలు, నిమ్మకాయ రసం తయారీకి అవసరమైన పదార్థాలను కొలవడం నేర్పించాను. అన్నిటికంటే తనకు బాగా ఇష్టమైంది... ఇరుగుపొరుగుతో మాట్లాడడం. ఆ స్టాండ్ పెట్టాక చుట్టుపక్కలవారు వచ్చి అనూను సరదాగా పలుకరించేవారు.

## మక్కువనే వ్యాపారంగా మలిచి...

క్రమంగా అనూలో ఆత్మవిశ్వాసం పెరిగింది. చదువుతో పాటు చిన్నపాటి వ్యాపార మెళకువలు కూడా నేర్పిస్తే బాగుంటుందని అనిపించింది. ఏంచేయాలని ఆలోచిస్తుంటే.. అనూకు లిప్‌స్టిక్‌పై ఉన్న ఇష్టం గుర్తుకువచ్చింది. లిప్‌స్టిక్ తను వేసుకోదు కానీ... ఆ రంగులు, అందమైన ప్యాకింగ్‌లవల్ల వాటిని ఎంతో ఆసక్తిగా చూస్తుండేది. ఆ సమయంలో తన కళ్లల్లో మెరుపు కనిపించేది. తనకు నచ్చిన లిప్‌బామ్స్ తయారు చేస్తే ఎలా ఉంటుంది? ఆలోచన బాగుంది. కానీ ఎలా? యూట్యూబ్‌లోకి వెళ్లి తయారీ నేర్చుకున్నా. తనకూ చూపించి, వివరించి చెప్పాను. బానే అర్థం చేసుకునేది.

## ఎన్నో ప్రయత్నాల తరువాత...

ప్బామ్ తయారీ కోసం గంటలతరబడి ఇద్దరం వీడియోలు చూసేవాళ్లం. ఒకరోజు ప్రయోగాత్మకంగా మొదలుపెట్టాం. తొలి ప్రయత్నం పూర్తిగా విఫలమైంది. ఒకటి రెండు కాదు... ఎన్నోసార్లు ప్రయత్నించాం. పట్టు విడవలేదు. చివరకు మా కష్టం ఫలించింది. మంచి లిప్‌బామ్ తయారైంది. బంధువులు, స్నేహితులకు ఇచ్చాం. వారి నుంచి అనూహ్య స్పందన వచ్చింది. దాంతో అందంగా ప్యాకింగ్ చేసి, విక్రయానికి పెట్టాం. అనుకున్నదాని కంటే పది రెట్లు అమ్ముడయ్యాయి. తెలిసినవారి నుంచే కాదు, కార్పొరేటు కంపెనీల బహుమతుల జాబితాలో కూడా మా 'లవ్‌బర్డ్స్ బై అను' లిప్‌బామ్ చేరింది. మేం లేకపోయినా... ఇప్పుడు అను సొంతంగా లిప్‌బామ్ తయారు చేయగలుగుతుంది. మా అమ్మాయికి ప్రస్తుతం పంథొమ్మిదేళ్లు. ఎవరైనా వచ్చి తనను పలుకరిస్తే... 'ఇప్పుడు నేను కంపెనీకి సీఈఓ' అంటూ చాలా గర్వంగా చెబుతుంది. ఇదే కదా నేను కోరుకున్నది."

# నీరసం నలతగా మారితే...



ఉరుకుల పరుగుల జీవితం మనది. ఈ పరుగులో ఆహారం, నిద్రలు నిర్లక్ష్యానికి గురవుతూ ఉంటాయి. ఒత్తిడిలు, ఆందోళనలు ఆవరిస్తూ ఉంటాయి. దాంతో ఒక్కసారిగా నిస్సత్తువకు లోనై, అడుగు వేయలేని పరిస్థితులు కూడా తలెత్తుతూ ఉంటాయి. ఇదే పరిస్థితి అరుదుగా కాకుండా తరచూ వేధిస్తుంటే, మూలాల్లోకి వెళ్లి అసలు కారణాన్ని కనిపెట్టి, దాన్ని సరిదిద్దుకోవాలి. మనలో చాలా మంది నీరసాన్ని పెద్దగా పట్టించుకోరు. దాన్నొక చిన్నపాటి నలతగా సరిపెట్టుకుని, దానంతట అదే సర్దుకుంటుందిలే అనే ఆలోచనతో బలవంతంగా పనులను చేసుకుపోతూ ఉంటారు. కానీ రాత్రంతా కంటి నిండా నిద్రపోయినా, ఉదయం నిద్ర లేచిన వెంటనే నిస్సత్తువ ఆవరిస్తున్నా, చిన్నపాటి పనులకే అలసట వేధిస్తున్నా పరిస్థితిని తీవ్రంగానే పరిగణించాలి.

## ఆరోగ్యపరమైన కారణాలు ఇవే!

శరీర జీవక్రియలు గాడి తప్పినప్పుడు బయల్పడే మొట్టమొదటి సంకేతం నీరసం. ఈ పరిస్థితి ఎన్నో సందర్భాల్లో బయల్పడుతూ ఉంటుంది. అవేంటంటే... హైపో థైరాయిడ్: థైరాయిడ్ సమస్యల్లో కనిపించే ప్రధాన లక్షణం నీరసం. వీటితో పాటు కండరాల నొప్పులు, అతి నిద్ర, వెంట్రుకలు ఊడిపోవడం, చర్మం పొడిబారడం, నెలసరి క్రమం తప్పడం లాంటి లక్షణాలు తోడైతే వైద్యులను కలిసి థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలి మధుమేహం: మధుమేహం తలెత్తినా, ఉన్న మధుమేహం క్రమం తప్పినా నీరసం వేధిస్తుంది. నీరసంతో పాటు దాహం, ఆకలి పెరగడం, గాయాలు మానకపోవడం లాంటి లక్షణాలు కూడా కనిపిస్తే వెంటనే వైద్యులను కలవాలి పోషకలోపాలు: బి12 పోషకలోపం ఎక్కువ మందిలో ఉంటుంది. మరీముఖ్యంగా శాకాహారుల్లో ఈ సమస్య ఎక్కువ. క్యాల్షియం లోపం: విటమిన్ డి లోపంతో, శరీరంలోకి చేరుకునే క్యాల్షియాన్ని శరీరం శోషించుకోలేదు. అనీమియా: రక్తహీనతలో కూడా నిస్సత్తువ వేధిస్తుంది. పోషకాహార లోపంతో పాటు, పెద్దపేగుల్లో సమస్యలతో విరోచనంలో రక్తస్రావం మూలంగా కూడా నీరసం వేధిస్తుంది. మహిళల్లో ఫైబ్రాయిడ్స్ వల్ల అధిర రక్తస్రావంతో రక్తహీనత తలెత్తి, నిస్సత్తువ ఆవరిస్తుంది నిద్రలేమి: మన జీవగడియారం రాత్రి నిద్రకు తగ్గట్టు రూపొంది ఉంటుంది. కాబట్టి ఆ జీవగడియారం క్రమం తప్పకుండా చూసుకోవాలి. రాత్రుళ్లు మేలుకుంటూ పగలు ఏడు గంటలు నిద్రపోయినా నిస్సత్తువ వేధించడానికి కారణం ఇదే! ఒత్తిడి: వృత్తిపరమైన, వ్యక్తిగతమైన ఒత్తిళ్లు నిద్రకు దూరం చేస్తాయి. శరీరాన్ని నీరసింపజేస్తాయి. కాబట్టి వాటిని తగ్గించుకునే మార్గాలను కనిపెట్టాలి. అందుకోసం యోగా, ధ్యానం సహాయపడతాయి

## సప్లిమెంట్లు ఎప్పుడు?

పోషక లోపాలను ఆహారంతో భర్తీ చేసుకోవడం కొంత వరకూ తేలికే! విటమిన్ బి12 లోపం ఉన్న వ్యక్తులు మాంసాహారులైన పక్షంలో మాంసాహారంతో ఆ లోపాన్ని భర్తీ చేసుకోవచ్చు. అయితే శాకాహారులకు ఇది సాధ్యపడకపోవచ్చు. ఇలాంటి సందర్భాల్లో పోషకాలను సప్లిమెంట్ల రూపంతో తీసుకోక తప్పదు. అయితే వీటిని వాడుకునే సమయంలో ఏ పోషక లోపం కొరవడిందో దాన్ని మాత్రమే భర్తీ చేసే సప్లిమెంట్లు వాడుకోవాలి. బదులుగా ఇతరత్రా విటమిన్లు, ఖనిజలవణాల లోపాలను కూడా భర్తీ చేసే సప్లిమెంట్లను వాడుకోకూడదు.

## మెనోపాజ్ మహిళల్లో...

నెలసరి ఆగిపోయిన తర్వాత శరీరంలో ఈస్ట్రోజన్ హార్మోన్ ఉత్పత్తి ఆగిపోయి, ఎముకలు గుల్లబారే సమస్య తలెత్తుతుంది. దాంతో ఎముకల నొప్పులు వేధిస్తూ ఉంటాయి. కానీ ఎక్కువ మంది మహిళలు ఈ సమస్యను తీవ్రంగా పరిగణించకుండా, పైబడే వయసులో ఇవన్నీ సహజమే అని సరిపెట్టుకుంటూ ఉంటారు. కానీ నిస్సత్తువను దూరం చేయడంతో పాటు ఎముకలను దృఢంగా ఉంచుకోవడం కోసం సప్లిమెంట్లు తప్పక వాడుకోవాలి.

## ఈ పరీక్షలు అవసరం

నిస్సత్తువకు అసలు కారణాన్ని కనిపెట్టడం కోసం కంప్లీట్ బ్లడ్ పిక్చర్ (సిబిపి), విటమిన్ డి3, బి12, థైరాయిడ్, మధుమేహ పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి. ఫలితాన్ని బట్టి సమస్యను మందులతో సరిదిద్దుకోవడం ద్వారా నిస్సత్తువను దూరం చేసుకోవచ్చు.

## వ్యాయామం కీలకం

శరీరం చురుగ్గా ఉండడానికి వ్యాయామం చేయడం తప్పనిసరి. గుండె సమస్యలు, కీళ్ల సమస్యలు లేనివాళ్లు కార్డియో వ్యాయామంలో భాగంగా ఏరోబిక్స్ చేయొచ్చు. ప్రతి రోజూ నడవడం ఆరోగ్యకరమే! కానీ కార్డియోతో పాటు కండరాలను బలపరిచే స్ట్రెంగ్తెనింగ్ వ్యాయామాలు కూడా జోడించాలి. ఇలా బరువులతో కూడిన వ్యాయామాలతో కండరాలను బలపరుచుకోవడం వల్ల, మన శరీర బరువును మోసే బాధ్యతను కేవలం ఎముకలే కాకుండా కండరాలు కూడా తీసుకుంటాయి. దాంతో శరీరం తేలిక అవుతుంది. ఇలా నిస్సత్తువ బలాదూర్ సరైన సమయంలో సరిపడా నిద్ర నిద్రకు గంటకు ముందు నుంచి అన్ని రకాల స్క్రీన్స్‌కు దూరంగా ఉండాలి ప్రొటీన్లు, పీచు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి రోజు మొత్తంలో మూడు ప్రధాన భోజనాలు, రెండు అల్పాహారాలు తీసుకోవాలి కనిష్టంగా రోజుకు 30 నిమిషాలకు తగ్గకుండా

# వెన్నుపోటు పొడిచిన చరిత్ర జగన్ రెడ్డి దే
## టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్




ఆలూరు : వెన్ను పోటు రాజకీయాలు చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి ది కాదా అని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు.మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయం లో నిర్వహించిన విలేఖర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ శివ కుమార్ స్థాపించిన వైసీపీ పార్టీ ను కబ్జా చేసిన చరిత్ర ఎవరిదన్నారు. స్వంత బాబాయి ను గొడ్డలితో నరికి చంపిన కిరాతకులను కాపాడుతూ రక్త సంబంధానికి వెన్ను పోటు పొడిచింది జగన్ రెడ్డి కాదా అన్నారు.కుంభ కోణాలనుంచి ప్రజల దృష్టి మళ్ళించడానికి జగన్ ధర్నా ల పేరిట డ్రామా కు తెరలేపడన్నారు.ఆస్తి కోసం చెల్లిని ఇంటి నుంచి గెంటేసి కుటుంబ వ్యవస్థకు వెన్నుపోటు పొడిచింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు.గత ప్రభుత్వం లో డీఎస్సీ హామీ పై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక 70 శాతం హామీలు అమలు చేశారన్నారు.అమ్మకు వందనం,మహిళల కు ఆర్ టీసీ బస్ లో ఉచిత ప్రయాణం వంటి కార్యక్రమాలు ఈ రెండు నెలల్లో అమలు చేస్తామన్నారు.దీపం క్రింద ఉచిత సిలిండర్లు,పించన్లు పెంపు,అన్న క్యాంటీన్లు కూటమి ప్రభుత్వం లో అమలు చేశామన్నారు.ఇన్ని చేసిన ఇంకా వెన్నుపోటు నిరసన కార్యక్రమం ఎలా చేస్తారని ప్రశ్నించారు.సమావేశం లో సర్పంచ్ నాగరాజు,టిడిపి నాయకులు నరసప్ప,కొమ్ము రామాంజినేయులు,విశ్వేశ్వర స్వామి,బసప్ప, ముద్దు రంగ,గుల్యం రామాంజినేయులు,ఆంజనేయ, మల్లేష్, కిట్టు,రాము యాదవ్ ,హనుమప్ప, ఐ న్యూస్ గోపాల్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ గారిని సన్మానించిన చంద్రగిరి జనసేన సీనియర్ నాయకులు





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిఎసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడ లేపాక్షి భవనంలో ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి నియోజకవర్గం నుండి జనసేన పార్టీ సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి, దండు లక్ష్మీపతి,పొర్లు దండాల ఈశ్వర్ రాయల్, మరియు నాయకులు విజయవాడలోని ప్రమాణ స్వీకారానికి విచ్చేసి పసుపులేటి హరి ప్రసాద్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి పంచలోహాల వినాయక స్వామి విగ్రహం బహుమతిగా అందజేశారు. ఈరోజు అనగా జూన్ రెండవ తేదీ జరిగిన ఈ ప్రమాణ స్వీకార%శీ%, మహోత్సవానికి జనసేన పార్టీ నాయకులు,విరామహిళలు కార్యకర్తలు మరియు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో తపసి మురళి రెడ్డి మాట్లాడుతూ మా అధిష్టాన నాయకుడు కొణిదల పవన్ కళ్యాణ్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తూ అదేవిధంగా ప్రజలకు తనదైన శైలిలో అండగా ఉంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తారు అన్నారు, గత ప్రభుత్వంలో నాయకులు లాగా ఆస్తులు కూడబెట్టుకోవడం కాదు , అప్పులను కూడా పెట్టుకోవడం మా నాయకుడి లక్ష్యం అని వైయస్ఆర్సీపీ పార్టీ పూర్తిగా పతనం అయిపోవడం ఖాయమని కూటమి ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ అభివృద్ధి పనులను ఆపడం ఎవరి వలన సాధ్యం కాదని తెలిపారు.

# యోగాసన అభ్యసనం ఆరోగ్యానికి దివ్య ఔషధం

ఉత్సాహంగా యోగ కార్యక్రమంలో భాగ స్వామ్యులు అవుతున్న యువత, మహిళలు

రోజువారీ దిన చర్యలో భాగంగా యోగా

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రతి ఒక్కరూ యోగ ప్రాధాన్యత తెలుసుకొని అనుసరించాలి: పితాని






పెనుగొండ (పశ్చిమ గోదావరి) : యోగాను రోజువారీ దినచర్యలో భాగంగా చేసుకోవడంద్వారా అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని, ఒక్కొక్క ఆసనం ఒక్కొక్క మాత్ర లాగా పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం ఉదయం పెనుగొండ మండల కేంద్రంలోని చారిత్రాత్మక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవస్థానం ఆవరణ నందు యోగాంధ్ర-2025లో భాగంగా సుమారు రెండు వేల మందితో నిర్వహించిన యోగా అభ్యాసన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. యోగపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన వశిష్ట గోదావరి వలందలరేవు ఒడ్డు న మే 27న యోగాంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించామన్నారు. నేడు జూన్ మూడున పెనుగొండలో నిర్వహించిన కార్యక్రమంలో రెండు వేల మంది వరకు భాగస్వాములై విజయవంతం చేయడం జరిగిందన్నారు. ప్రతిరోజు ఒక అరగంట వారి వారి రోజువారి ప్రణాళికలో యోగాను చేస్తే మానసిక ఒత్తిడి తగ్గుతుందని, తద్వారా చేసే పనిలో ఆటంకాలు లేకుండా చేసుకోవచ్చునని తెలిపారు. అందరూ యోగాని తమ జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకునేందుకు వీలుంటుందన్నారు. ఆరోగ్యానికి ఒక్కొక్క ఆసనం ఒక మాత్రలా పనిచేస్తుందన్నారు. ప్రాణాయామం, భ్రమరి ఆసనాల ద్వారా తక్షణ ఫలితం కనిపిస్తుందని, మిగతా ఆసనాలు ఒకటి, రెండు రోజుల్లో ఫలితాలను ఇస్తాయన్నారు. యోగ సాధన అనేది మనస్సును లగ్నం చేయడంతో పాటు ఏకాగ్రత పెంచి జీవన విధానంలో క్రమశిక్షణ అలవరుస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 5,800 మంది యోగా శిక్షకులు ఉన్నారన్నారు. ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో భాగమైన యోగ పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మందితో యోగ కార్యక్రమాలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర క్యాంపెయిన్ ను నెల రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా నేడు పెనుగొండ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం ప్రాంగణంలో యోగ అభ్యసన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారత ప్రభుత్వ ప్రతిపాదనతో 2014 సంవత్సరంలో 170 దేశాల ఆమోదంతో ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించడం జరిగిందన్నారు. యోగ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో భాగంకావాలన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగ ప్రాధాన్యత తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నెలరోజుల పాటు యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. ప్రతిరోజు ఉదయం పూట ఎండలో ఉండడం ద్వారా డి విటమిన్ అందుతుందని, కూరగాయలు వంటి ఆహారం తీసుకోవడం, స్వచ్ఛమైన గాలి పీల్చడం వంటి అలవాట్లతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 7.84 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. 128 మందికి మాస్టర్ ట్రైనర్స్ గా యోగ పై శిక్షణ ఇవ్వడం జరిగిందని, వీరు 5,800 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, వీరు గ్రామ స్థాయిలో ప్రజలకు యోగ పై శిక్షణ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో మరియు ప్రతి పట్టణ కేంద్రాల్లో యోగ రోడ్డును నిర్ధారించి ప్రతి రోజూ యోగ సాధన చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా జిల్లాలోని వశిష్ట గోదావరి వందల రేవు నందు మే 27న యోగ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. నేడు జూన్ 3న పెనుగొండ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహించుకోగా, జూన్ 9న భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనం, జూన్ 16 పేరుపాలెం బీచ్ ఇలా 4 పర్యాటక ప్రదేశాలను యోగాంధ్ర కార్యక్రమానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. జూన్ 19న ప్రత్యేకంగా 5 వేల మందితో పెద్ద ఎత్తున యోగ కార్యక్రమం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. జూన్ 9వ తేదీన భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వద్ద నిర్వహించే యోగ అభ్యసన కార్యక్రమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, డీఎస్పీ డా.శ్రీ వేద, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏ.వి అప్పారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, తహసిల్దార్ జి.అనిత కుమారి, ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తి, గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోనీ, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ క్రీడాకారిణి, యోగ మాస్టర్ ట్రైనర్ బి.శిరీష, ఆయుష్ శాఖ యోగా గురువులు బడుగు చంద్రశేఖర్, పడాల రామచంద్రారెడ్డి యోగ విశిష్టతను వివరిస్తూ చెప్పిన ఆసనాలను ఆసక్తిగా వింటూ అనుసరించారు.

## నాణ్యత కల్గిన విత్తనం మాత్రమే రైతులకు అందాలి

ఎక్కడ నాణ్యతాలోపం ఉన్నా స్టాక్ వెనక్కు పంపండి

వ్యవసాయశాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

చెన్నేకొత్తపల్లిలో వేరుసెనగ స్టాక్ గోదాం పరిశీలన

నాణ్యతలేని విత్తనాన్ని వెనక్కు పంపాలని ఆదేశాలు



అనంతపురం : నాణ్యత కల్గిన వేరుసెనగ విత్తనం రైతులకు అందాలని వ్యవసాయశాఖ అధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. చెన్నేకొత్తపల్లిలో వేరుసెనగ నిల్వలు ఉంచిన గోదాంని ఆమె పరిశీలించారు. స్థానిక వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, టీడీపీ నేతలతో కలిసి గోదాంని పరిశీలించారు. కొన్ని బస్తాలను తెరచి విత్తనం నాణ్యతను పరిశీలించారు. 1910క్వింటాళ్లు విత్తనం వేరుసెనగ రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 500క్వింటాళ్లు వేరుసెనగ గోదాంకి చేరిందని అధికారులు వివరించారు. అయితే ఒక బస్తాలో ఐదారు రకాల విత్తనం కలిసిందని ఓ రైతు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా.. వెంటనే ఆ బస్తాను కింద పోయించారు. ఒక్కో రకం విత్తనంని వేరుగా చేసి.. వాటిని జిల్లా కలెక్టర్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఇలాంటి విత్తనం వచ్చిన 907అనే లాట్ ను పూర్తిగా వెనక్కు పంపాలని అధికారులను ఆదేశించారు. విత్తనం వచ్చినప్పుడే నాణ్యత పరిశీలించాలని.. ఇలా పరిశీలించకుండా తీసుకోవడం వలన.. అంతిమంగా రైతులు ఇబ్బంది పడుతారన్నారు. నాణ్యత లేకుంటే రైతులెవరు విత్తనం తీసుకోవద్దన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మన ప్రాంతంలో వేరుసెనగ చాలా కీలకమైన పంట అని.. విత్తనం నాణ్యతగా ఉంటేనే దిగుబడులు వస్తాయన్నారు. అందుకే ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు ఏజెన్సీలతో మాట్లాడి నాణ్యత విషయంలో రాజీలేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. విత్తనం కోసం రైతులు రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. 30కేజీల బస్తా పూర్తి ధర రూ.2790 కాగా 40 శాతం సబ్సిడీ పోనూ రైతు వాటాగా రూ.1674 చెల్లించాల్సి ఉంటుందన్నారు. మూడు బస్తాలకు రైతులు రూ.5022 చెల్లించాలన్నారు. అర ఎకరం వరకు 30 కేజీల వేరుశనగ బస్తా ఇస్తారని, అర ఎకరం నుంచి ఎకరం వరకూ 2 బ్యాగులు, ఒక ఎకరం నుంచి ఆ పైన భూమి వున్న రైతులకు 3 బ్యాగులు గరిష్టంగా పంపిణీ చేస్తున్నట్టు వెల్లడించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...



## 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

నగరంలోని కొవ్వూరు నగర్ లో ఉన్న 6వ వార్డు ప్రభుత్వ చౌక దుకాణం పరిధిలో ఇంటి వద్దకే రేషన్ పంపిణీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



అనంతపురం, : 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని కొవ్వూరు నగర్ లో ఉన్న 6వ వార్డు ప్రభుత్వ చౌక దుకాణం పరిధిలో 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎస్.తాజున్ బి అనే కార్డుదారురాలు ఇంటి వద్దకు వెళ్లి సరుకులను జిల్లా కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కార్డుదారురాలితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరు ప్రభుత్వ చౌక దుకాణం దగ్గరకు వెళ్లారా, వీఆర్వో వచ్చి మీకు సరుకులు అందిస్తామని చెప్పారా, ఏ సమయానికి ఇంటి వద్దకు వచ్చి చెప్పారు, చౌక దుకాణం నుంచి సరుకులు తెచ్చుకోవడంలో ఇబ్బందులు ఉన్నాయా, రేషన్ బియ్యం నాణ్యత బాగుంటుందా, అన్నం వండారా, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ సరుకుల కోసం 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులు చౌక దుకాణాలకు రావాల్సిన అవసరం లేదని, వారికి ఇంటి వద్దనే ఎఫ్.పి షాపు డీలర్లు వెళ్లి సరుకులు అందజేయాలని ఆదేశించారు. చౌక దుకాణాలలో సరిపడా సరుకులు అందుబాటులో ఉన్నాయని, కార్డుదారులు ఎవరు భయాందోళన చెందరాదని, ఈ విషయం కార్డుదారులకు తెలియజేయాలన్నారు. ప్రతినెల 1వ తేదీ నుంచి 5వ తేదీ లోపల 65 సంవత్సరాలు పైబడిన కార్డుదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎఫ్.పి షాప్ డీలర్లు కేటాయించిన సరుకులు అందజేయాలన్నారు. రేషన్ సరుకులు పంపిణీ సక్రమంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికుమార్, సిఎస్డిటి రామకృష్ణ, చౌక దుకాణం డీలర్ లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఒత్తిడి దూరం

డిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ.బి.దేవి



అనంతపురం : యోగాసనాలు వేయడం ద్వారా ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని డిఎం అండ్ హెచ్ఓ డా.ఈ.బి.దేవి తెలిపారు. మంగళవారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ వద్ద యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎంహెచ్వో మాట్లాడుతూ, నిత్యం యోగ చేయడం ద్వారా ప్రతి ఒక్కరిలోని ఒత్తిడి దూరమవుతుందన్నారు. మానవుని దైనందిక జీవితం ప్రస్తుతం ఉరుకుల పరుగుల మధ్య సాగుతోందని, ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం ద్వారా అనేక శారీరక రుగ్మతల నుండి కూడా బయటపడవచ్చన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఆరోగ్య, ఆనంద,ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ, ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేసి ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 700 మంది యోగ అభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు ఫిరోజ్, నరసింహారావు, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డి ఐ పి ఆర్ ఓ పి. గురుస్వామి శెట్టి, డి సి ఓ అరుణకుమారి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, వివేకానంద యోగ కేంద్రం అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు డా. రామ్ కుమార్, డా. లాల్య నాయక్, డా. భాస్కర్, వివేకానంద ఆర్ట్స్ కాలేజీ యోగ కేంద్రం యోగ మాస్టర్ వై ఆంజనేయులు, యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజారావు, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పాదయాత్ర... ప్రతి అడుగు అభివృద్ధి కోసమే.

-ప్రతి అడుగు... అభివృద్ధి వైపు అంటూ మంత్రి పాదయాత్ర.

-ధర్మవరం ప్రజలే గమ్యం... ప్రతి అడుగూ ధర్మవరం అభివృద్ధి వైపు.

-ధర్మవరం పట్టణంలో జూన్ 21 తర్వాత ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాదయాత్ర.

-ప్రజల ఇంటి ముంగిలికి మంత్రి సత్య కుమార్ యాదవ్ నడక.

-మంత్రిగా పదవీ బాధ్యతలలో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సత్యకుమార్ యాదవ్ పాదయాత్ర.

-ప్రతి అడుగూ ధర్మవరం ప్రజల అభివృద్ధికి ప్రతీక.

-ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే సత్యకుమార్ యాదవ్ పాదయాత్ర.

-ప్రతి వీధిలో ప్రజలతో నడక మార్గంలో సత్యకుమార్ యాదవ్ పాదయాత్ర.









ధర్మవరం రూరల్ :ధర్మవరం శాసనసభ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి, రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించి గడిచిన ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, మంత్రి సత్యకుమార్ యాదవ్ ధర్మవరం పట్టణ ప్రజల మధ్యకు మరోసారి నడక మార్గంలో వస్తున్నారు. ఈ నెల 4 వ తేదీన ప్రారంభం కావలసిన పాదయాత్ర, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించనున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమం అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మంత్రి పాల్గొననున్న నేపథ్యంలో, పాదయాత్రను జూన్ 21వ తేదీ పైన వాయిదా వేశారు. యోగా కార్యక్రమం ముగిసిన వెంటనే పాదయాత్ర ప్రారంభమవుతుంది. ఈ పాదయాత్రలో భాగంగా మంత్రి ధర్మవరం పట్టణంలోని ప్రతి వీధిని సందర్శిస్తూ, ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకోనున్నారు. గత ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలనపై ప్రజల నుంచి ఫీడ్బ్యాక్ స్వీకరించి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు దారి తీసేలా చర్చలు జరగనున్నాయని మంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ పాదయాత్ర ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే వేదికగా మారనుంది. ప్రజల సమస్యలు వినడం, పరిష్కార మార్గాలను సమీక్షించడం, అభివృద్ధి అజెండాను ముందుకు తీసుకెళ్లడం వంటి ముఖ్య ఉద్దేశ్యాలతో ఈ పాదయాత్ర నిర్వహించనున్నారు.

# భారీ వర్షాలను ఎదుర్కోడానికి సన్నద్ధంగా ఉండాలి



ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకూడదు

మూడు రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చెయ్యాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి, : ప్రస్తుత వర్షాకాలంలో వచ్చే మూడు నెలలపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీనిని ఎదుర్కొనడానికి యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు రాబోయే మూడు నెలల కాలంలో జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తాయని ముందిస్తూ ఏర్పాట్లు భాగంగా సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ వీ రత్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు మూడు నెలల కాలంలో వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకూడదని స్పష్టం చేశారు. అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలే కాకుండా, ఒకవేళ ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే, ఆ తరువాత చేపట్టాల్సిన చర్యలపై కూడా సన్నద్ధంగా ఉండాలని సూచించారు. దీనికోసం అన్ని శాఖలు క్షేత్రస్థాయిలో పర్యటించి, మూడు రోజుల్లోగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. సన్నద్ధతపై ఆర్డీఓలు వారానికిసారి తమ డివిజన్లో సమీక్ష నిర్వహించి నివేదికను అందించాలని సూచించారు.

### నీటి పారుదల శాఖ

జిల్లాలో వర్షాల కారణంగా చెరువులకు, కాలువలకు ఎక్కడా గండి పడకుండా చూడాలని, దీనికోసం ముందుగానే వాటిని పరిశీలించి నివేదిక తయారు చేయాలని కలెక్టర్ చెప్పారు. నీటిపారుదల శాఖ ట్యాంకుల నీటి మట్టాల నివేదికలను ప్రతి 3 రోజులకు ఒకసారి నివేదికలు నాకు సమర్పించాలి. మండల స్థాయిలో ఎంపిడిఓ, తాహసీల్దార్, నీటిపారుదలశాఖ ఏఈలు కమిటీగా ఏర్పాటై, క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. గండి పడే అవకాశం ఉన్నచోట తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

### మున్సిపాలిటీలుజి

మున్సిపల్ ప్రాంతాల్లోని అన్ని రోడ్లు, డ్రైన్లను పరిశీలించాలని, లోతట్టు ప్రాంతాలు మునిగిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రోడ్లు కొట్టుకుపోయి ప్రజలు ఇబ్బంది పడకుండా, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చూడాలన్నారు. త్రాగునీరు, పారిశుధ్యంపై దృష్టి పెట్టాలన్నారు.

### పంచాయితీ శాఖ

గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుధ్య పనులను నిర్వహించాలని, దోమలు విజృంభించకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ సీజన్లో మలేరియా, డెంగీ, విష జ్వరాలు విజృంభించే అవకాశం ఉందని, దానిపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై పంచాయితీ కారర్యదర్శులు, ఈఓపిఆర్డిలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

### వైద్యారోగ్యశాఖ

వ్యాధులు విజృంభించకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని రకాల మందులను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. అవసరమైతే వైద్య శిబిరాలను నిర్వహిచేందుకు సైతం సిద్ధం కావాలన్నారు. నిరంతరం వైద్య పరీక్షలను నిర్వహించాలని, ఆశా, ఏఎన్ఎంలు ప్రతిరోజూ గ్రామాల్లోకి వెళ్లి ప్రజల ఆరోగ్యపరిస్థితిపై వాకబు చేయాలని ఆదేశించారు.

### గ్రామీణ నీటి సరఫరా

వర్షాకాలంలో త్రాగునీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీటి కొరత తలెత్తకూడదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ క్లోరినేషన్ చేయాలని, ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభం చేయాలని సూచించారు. చేతి బావులవద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్టు చూడాలన్నారు. త్రాగునీటి పథకాల దగ్గర నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు.

### విద్యుత్ శాఖ

వర్షాలు, ఈదురు గాలుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, స్థంబాలు నేలకొరగడం, వైర్లు తెగిపోవడం, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం తదితర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వీటిని వీలైనంతవరకు నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచాలని చెప్పారు. దీనికోసం ముందుగానే గ్రామాల్లో పర్యటించి పాడైన విద్యుత్ స్తంభాలను, వేలాడే వైర్లను గుర్తించాలని సూచించారు.

### రెవెన్యూ శాఖ

వర్షాలవల్ల ప్రమాదాలు జరగకుండా సిద్ధంగా ఉండటంలో రెవెన్యూ శాఖది కీలక పాత్ర అని అన్నారు. పిడుగుల బారిన పడకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని చెప్పారు. దీనికోసం విస్తృత ప్రచారం చేయాలన్నారు. కల్వర్టులు, వంతెలన వద్ద నీటి ప్రవాహం వల్ల ప్రమాదాలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, తాళ్లతో బారికేడ్లు కట్టి ప్రజలను హెచ్చరించాలని చెప్పారు. పాఠశాల భవనాల దుర్బల నిర్మాణాలను గుర్తించి, ఆ వివరాల నివేదికను సమర్పించాలి. సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సూర్య నారాయణ రెడ్డి, డిఎంహెచ్వో ఫిరోజ్ బేగం, డిపిఓ సమత, డిఆర్డిఏ పిడి నరసయ్య, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు సుబ్బారావు, చంద్రశేఖర్, పద్మావతి, సుభదాస్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వెన్నుపోటు..గొడ్డలివేటు పేటెంట్ జగన్ రెడ్డి దే

కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠా

వైసీపీపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొద్దిన్

తొలి ఏడాదిలో 10శాతం హామీలను కూడా అమలు చేయని జగన్ ప్రభుత్వం

ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70% హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం

ఐదేళ్లల్లో 85శాతం హామీలకు ఎగనామంపెట్టిన జగన్ సర్కార్



అనంతపురం : వెన్నుపోటు, గొడ్డలి పోటుల పేటెంట్ జగన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులకే దక్కుతుందని అనంతపురం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దిన్ తెలిపారు. వెన్నుపోటు దినమంటూ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని గౌస్ మొద్దిన్ మండిపడ్డారు. నేడు గౌస్ మొద్దిన్ తన కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ వెన్నుపోటు దినోత్సవం పేరుతో జూన్ 4వ తేదీన వైసీపీ నాయకులు చేస్తున్న కార్యక్రమాలపై ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా గౌస్ మోద్దిన్ మాట్లాడుతూ ఐదేళ్లు ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. సరిగ్గా ఏడాది క్రితం రాష్ట్రంలో రాక్షసపాలనకు ఎండ్ కార్డ్ పడిందని గౌస్ మొద్దిన్ వ్యాఖ్యానించారు. ప్రజలను వేధించి, వేయించుకు తిన్న నేతలకు ఓటర్లు బుద్ధి చెప్పారన్నారు. వెన్నుపోటు దినం అంటూ రాజకీయాలు చేయటం సరికాదన్నారు. ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చిన జూన్ 4 తేదీని వైఎస్సార్సీపీ నేతలు పశ్చాతాప దినంగా జరుపుకోవాలని హితవు పలికారు. అల్లరి మూకలతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 70 శాతం హామీల అమలు చేసిందన్నారు. అదే జగన్ తన ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు ప్రజలకు ఎగనామం పెట్టిందన్నారు. వైసిపి కుంభకోణాల దృష్టి మలించడానికి జగన్ ముఠా కొత్త గ్రామాలకు తెరలేపిందని గౌస్ మోద్దిన్ తెలిపారు.

# పెన్షన్ల పంపిణీలో రాజీ ఉండరాదు

ఎక్కడ లోపదోషాలు లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలి

ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందించడం చేయాలి.. పెన్షన్ ఇచ్చేటప్పుడు డబ్బు తీసుకోవడం చేయరాదు.. సిబ్బంది ప్రవర్తన బాగుండాలి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,




అనంతపురర్, : పెన్షన్ల పంపిణీలో ఎలాంటి రాజీ ఉండరాదని, సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో పెన్షన్ల పంపిణీలో ఫీడ్ బ్యాక్ పై వెనుకబడిన మండలాల సచివాలయ ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ విషయమై సచివాలయ ఉద్యోగులు మనస్సాక్షితో సరైన విధంగా పని చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ సమయంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటించి రియాలిటీ చెక్ చేస్తామని, ఎక్కడైనా నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను ఖచ్చితంగా అందించడం చేయాలని, ఎవరైనా చెట్టు కింద ఇస్తే చర్యలు తీసుకుంటామని, పెన్షన్ ఇచ్చేటప్పుడు డబ్బు తీసుకోవడం ఉండరాదని, సిబ్బంది ప్రవర్తన బాగుండాలని, లబ్ధిదారులకు నమస్కారం చేయాలని, ప్రభుత్వం మెసేజ్ ని వినిపించాలని, ఇందులో నిర్లక్ష్యం వహించరాదన్నారు. గ్రామస్థాయి అధికారులు చేసే పనులను చక్కగా చేసేలా డిఆర్డిఏ పిడి, డిపిఓలు దృష్టి పెట్టాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లో కూడా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందించడం, పెన్షన్ ఇచ్చేటప్పుడు డబ్బు తీసుకోవడం చేయరాదు, సిబ్బంది ప్రవర్తన బాగుండాలి అనే అంశాలను అమలు చేయాలని, ప్రభుత్వం ఇచ్చే దిశానిర్దేశాలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. వచ్చేనెల ఒకటో తేదీ ఇచ్చే పెన్షన్లను తాను తనిఖీ చేస్తానని, అలాంటి సమయంలో నిర్లక్ష్యంగా ఉంటే సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ, డీఆర్డీఏ పీడిపై చర్యలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో సరైన విధంగా పని చేస్తే ఎలాంటి చర్యలు ఉండవని, ఎలాంటి రాజీ లేకుండా బాగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజు నాయుడు, ఎంపీడీవోలు, సచివాలయ ఉద్యోగులు,పాల్గొన్నారు.

# ఈత సరదా ముగ్గురి స్నేహితుల బలి ...



కామారెడ్డి, : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలానికి చెందిన ముగ్గురు విద్యార్థులు మంగళవారం నాడు హసన్ పల్లి గ్రామ శివారులోని పిప్పిరేగడి సమీపంలో నిజాంసాగర్ బ్యాక్ వాటర్ లో ఈతకు వెళ్లిన బెస్త హర్షవర్ధన్ (17), నవీన్ (25), మధుకర్ గౌడ్ (17) లు ప్రమాదవశాత్తు గల్లంతు అయి చనిపోవడం జరిగింది. దీంతో సోమవారంపేటలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ వెంటనే స్పందించి గాలింపు చర్యలు చెప్పట్టాలని అధికారులను ఆదేశించారు. చనిపోయిన మృతదేహాలను బయటకు వెలికి తీశామన్న బాన్సువాడ సీఐ. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ చనిపోయిన విద్యార్థుల భౌతికకాయలకు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చనిపోవడం చాల బాధాకరం అని అన్నారు. చేతికి అందివచ్చిన కొడుకులను కోల్పోవడం విద్యార్థుల తల్లితండ్రులకు తీరని లోటన్నారు. విషయం తెలియగానే తాను తీవ్ర మనస్థాపానికి గురి అయినట్టు ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని జిల్ల కలెక్టర్ ను ఆదేశించారు. ప్రభుత్వం సహాయం వారి కుటుంబాలకు అందేలా చూస్తామఅన్నారు. ఈ కార్యకరంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గ్రామా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపు కోవాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్...

సోషల్ మీడియాలో వచ్చే వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర...




కామారెడ్డి : మంగళవారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జూన్ 7 వ తేదీన బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్, పశుసంవర్ధక, రెవిన్యూ, రవాణా, మున్సిపల్ కమీషనర్ లు ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ విక్టర్ లతో కలిసి కలెక్టర్ శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. బక్రీద్ పండుగ ఏర్పాట్ల గురించి, ప్రార్థనా స్థలాల పరిశుభ్రత, గోవుల అక్రమ రవాణాను నివారించడం, బందోబస్తు నిర్వహణ, ఇతర సంబంధిత అంశాల గురించి చర్చించడం జరిగింది. బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మత సామరస్యానికి చిహ్నంగా బక్రీద్ పండుగ నిర్వహించుకునేలా పటిష్ట ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. గోవుల అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని పోలీసుశాఖకు సూచించారు. గోవులను రక్షించడంలో భాగంగా పోలీస్ శాఖ వాహనాలను సీజ్ చేసినప్పుడు, గోవులను గోశాలకు తరలించినప్పుడు వాటికి ఆహారం అందించడానికి మున్సిపల్ శాఖ తరపున చర్యలు తీసుకోవాలన్నారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లకు మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు సహకారం అందించాలని తెలిపారు. ప్రార్థనా స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఏదైనా చిన్న సమస్య తలెత్తినా వెంటనే పోలీసులకు మరియు అధికారులకు తెలియజేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఏ వర్గానికి చెందిన వారైనా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అవసరమైతే పీడీ యాక్ట్ కూడా ప్రయోగించడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఎక్కడైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత పోలీసులకు సమాచారం అందిస్తే పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే జిల్లాలో పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని, లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, ఆర్డీవో వీణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, పోలీస్ యంత్రాంగం, రవాణా, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యన్నా... కాలిబర్ కు సమాన నాయకుడు... అభివృద్ధి బాటకుడు.

-ధర్మవరం పట్టణంలో భారతీయ జనతా పార్టీలోకి భారీ చేరిక.

-బిజెపి చేరికల సందర్భంగా హరీష్ బాబు ఘాటైన వాక్యాలు.

-ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలతో ఎదిగిన నాయకుడిని... కలెక్షన్లు... కరప్షన్లు దూరం.

-కరప్షన్ లు.... కలెక్షన్లు పై ఎవరైనా సరే నెగ్గు తేల్చాలి.

-తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తి చాలు... సత్యన్నా సిద్ధాంతాలతో పనిచేస్తా.

-వైసీపీకి చరమగీతం ప్రజల తీర్పు కళ్లకు కట్టిన తీర్పు

-సత్యం అంటే సత్యకుమార్ ధర్మవరం అభివృద్ధికి అంకితమైన నాయకుడు.

మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.





ధర్మవరం రూరల్ :ధర్మవరం పట్టణంలోని 17వ వార్డు చెందిన చెన్నారెడ్డి వారి మిత్రబృందం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు వీరికి పార్టీ కండువాలు కప్పి, వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు గారు మాట్లాడుతూ..... 2024 జూన్ 4వ తేదీ ఆంధ్రప్రదేశ్ ప్రజల చరిత్రలో మరిచిపోలేని రోజు. ఇది రాష్ట్ర ప్రజలు జగన్ మోహన్ రెడ్డి శాసనాన్ని తిరస్కరించిన, ప్రజా ఆగ్రహం తాళాలను తెంపిన, ఒక నిజాయితీగల నాయకుడైన సత్యకుమార్ యాదవ్ కి విజయాన్ని అందించిన ప్రత్యేకమైన రోజు, అని పేర్కొన్నారు. జగన్ పాలనపై ఘాటు విమర్శలు 2019 నుండి 2024 వరకూ రాష్ట్రాన్ని శాడిస్టుగా పాలించిన జగన్ రెడ్డి పాలన ఒక వినాశకర అధ్యాయం. మత, కుల, వర్గాలు అన్నీ మరిచి ప్రతి ఒక్కరిని మోసగించిన వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, యువత, మహిళలు ఎవ్వరూ మినహాలేదు, అని ఆయన విమర్శించారు. బీజేపీ గెలుపు %-% అభివృద్ధికి నాంది ధర్మవరం ప్రజలు అత్యంత విశ్వాసంతో ఓటు వేసి, సత్యకుమార్ యాదవ్ ని శాసనసభకు పంపడమే కాదు, ఆయనకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు అప్పగించబడేలా చేశారు. వైద్య శాఖ అనేది 24 గంటల.... సేవ అవసరమయ్యే శాఖ అని, అలాంటి శాఖను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తూ, అదే సమయంలో ధర్మవరం అభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత ఆయనదని హరీష్ బాబు చెప్పారు. ధర్మవరం అభివృద్ధికి మంత్రి సత్య కుమార్ యాదవ్ రూ. 35 కోట్లతో ధర్మవరం హ్యాండ్లూమ్ క్లస్టర్, 10 పడకల డయాలసిస్ సెంటర్ స్థాపన, రూ. 23 లక్షలతో ఏరియా ఆసుపత్రి రోడ్ల నిర్మాణం, 100 పడకల ఆసుపత్రిని 150 పడకలకు విస్తరణ, రాంనగర్ , మాత్మ గాంధీ నగర్లో హెర్బల్ పార్కులు (కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ మద్దతుతో ఏర్పాటు చేయనున్నారు. అలాగే హరీష్ బాబు మాట్లాడుతూ....... మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి 2019%-%24 మధ్య ఏ అభివృద్ధి పనీ చేయలేదు. ఒక్క ఇటుక వేసిన ఘనత కూడా లేదు. ధర్మవరం ప్రజలు గతంలో చేసిన పొరపాటుని సరిదిద్దుకొని ఈసారి అభివృద్ధికి ఓటు వేశారు, అని హరీష్ బాబు విమర్శించారు. బిజెపి పార్టీ కలెక్షన్లకు... కరప్షన్లకు దూరంగా ఉంటూ ఒక అభివృద్ధి పైన మాత్రమే దృష్టి వహించి, సత్తన్న అడుగుజాడల్లో నడుస్తూ, సత్యకుమార్ వ్యక్తిత్వంపై ప్రశంసలు సత్యం అంటే సత్యకుమార్. ఆయనే నిజాయితీకి, నీతికి, నిస్వార్థ సేవకు మారుపేరు. ఆయన కాలిబర్కు సమానమైన నాయకత్వం రాష్ట్రంలో మరెవరికీ లేదు. ఆయన భూకబ్జా, వడ్డీ, పేకాట, వ్యభిచార గుహలకు వ్యతిరేకంగా నిలబడ్డ ఏకైక నాయకుడు, అని పేర్కొన్నారు. అలాగే హరీష్ బాబు జూన్ 4న ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం వద్ద విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ప్రజలందరూ తమ ఇళ్ల వద్ద దీపాలు వెలిగించి, ముగ్గులు వేసి, పండుగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, ఎస్టి మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ నాయక్, మైనార్టీ నాయకులు నబి రసూల్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, కుంచపు నారప్ప, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, చిగిచెర్ల ఆదినారాయణ, మహిళా నాయకురాలు రాధమ్మ, మహాలక్ష్మి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కాంపిటీషన్స్ విస్తృతంగా నిర్వహించాలి

చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ వేగంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,




అనంతపురర్, : అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం సాయంత్రం యోగాంధ్ర కార్యక్రమం, ప్రజా పంపిణీ వ్యవస్థ, హౌసింగ్, ఎన్ఆర్ఈజీఎస్, వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్, మండల అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండలాల వారిగా యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేపట్టాలని, యోగా ట్రైనర్స్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. యోగాంధ్ర కాంపిటీషన్స్ విస్తృతంగా నిర్వహించాలని, గ్రామస్థాయిలో కాంపిటీషన్స్ పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే నాలుగు రోజులకు సంబంధించి కాంపిటీషన్స్ షెడ్యూల్ తయారు చేయాలని, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు షెడ్యూల్ ప్రకారం మండల స్థాయి కాంపిటీషన్స్ నిర్వహించాలన్నారు. ఆయా మండలాల్లో గ్రామస్థాయి కాంపిటీషన్స్ ఎక్కడ బాగా చేయలేదో దృష్టి పెట్టి వాటిని పూర్తిచేయాలని, యోగా ట్రైనర్స్ మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు కాంపిటీషన్స్ ని తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందుకు సిద్ధంగా ఉండాలని అధికారులని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ ఇప్పటివరకు జిల్లాలో 51 శాతం పూర్తి అయిందని, సరుకుల పంపిణీని వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోని కంబదూరు మండలంలో 32.93 శాతం మాత్రమే సరకుల పంపిణీ పూర్తయిందని, వెనుకబడిన మండలాలలో అత్యవసరాల పంపిణీలో వేగం పెంచాలన్నారు. జిల్లాలో 182 షాపులలో ఎలాంటి లావాదేవీలు జరగలేదని, మండల తహసిల్దార్లు, సీఎస్డీటీలు తనిఖీ చేసి వాటిలో లావాదేవీలు జరిగేలా చూడాలన్నారు. రేషన్ సరుకుల పంపిణీ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమం అని, అన్ని చౌక దుకాణాలకు వెంటనే సరుకులు వెళ్లాలని, ప్రతినెలా ఒకటో తేదీ నాటికి ప్రతి చౌక దుకాణాలకు సరుకులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించాలన్నారు. రేషన్ సరుకుల పంపిణీకి సంబంధించి గంటకొకసారి నివేదిక అందించాలని ఆదేశించారు. హౌసింగ్ పరిధిలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద వ్యక్తిగత సోక్ పిట్లు పూర్తి చేయడంపై శ్రద్ధ వహించాలని, డైలీ లేబర్ టర్నవుట్ మరింత పెంచాలన్నారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ కింద 1.50 లక్షల మొక్కలు నాటాలన్నారు. జిల్లాలో 2,354 ఫారంపాండ్లు పూర్తి చేయడం జరగగా, వాటి పరిధిలో 37 వేల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సంస్థలలో 100 మొక్కలు చొప్పున నాటేలా చూడాలని, ప్రతి మండలంలో 5,000 మొక్కలు నాటేలా కార్యచరణ ప్రణాళిక ఉండాలన్నారు. ప్లాంటేషన్ ముఖ్యమైన కార్యక్రమమని, ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజు ప్రోటోకాల్ పాటించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ నాగరాజు నాయుడు, హౌసింగ్ పిడి శైలజ, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డ్వామా పిడి సలీం భాష, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, జడ్పీ సీఈఓ రామసుబ్బయ్య, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డీఎస్ఓ వెంకటేశ్వర్లు, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, డిఆర్డిఏ పిడి శైలజ, ఆయుష్ అధికారులు డా.భాస్కర్, డా.లాల్యా నాయక్, యోగా గురువు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు

# పల్లె రఘునాథ్ రెడ్డి...

బీసీల జోలికొస్తే ఖబడ్దార్

ఎంపీపీ ఆదినారాయణను వేధిస్తే ఊరుకోమ

ఎంపీపీ ఆదినారాయణ యాదవ్కు మేము అండగా ఉంటాం

చర్చా వేదికలో ఎస్సీ ఎస్టీ బీసీ

పడగలెత్తి భూ అక్రమాలకు పాల్పడుతూ బీసీ నాయకుడైన

నీ భూ దందాల పైన, భూ అక్రమాల పైన నీ ఆస్తుల సామ్రాజ్యమైన




## మైనార్టీ సంఘాల నాయకులు ఉద్ఘాటన

అనంతపురం : పల్లె రఘునాథ్ రెడ్డి నీ అగ్రకుల దురహంకారంతో బిసి నాయకుడు గుడ్డు మరి ఆదినారాయణ యాదవ్ జోలికి వచ్చిన మా ఆగ్రహావేషాలు చవిచూడాల్సి వస్తుందని బీసీలు తలుచుకుంటే ఏమైనా చేస్తామని వారు హెచ్చరించారు. మంగళవారం అనంతపురం నగరం రాంనగర్ నందు ఉన్న యాదవ కళ్యాణమండపంలో జరిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకుల చర్చా వేదికలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ జిల్లాలో ఏ ప్రజా ప్రతినిధి అయిన బీసీ ఓట్లతోనే పదవుల్లోకి ఎక్కాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. ఈ తరుణంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు రాజకీయంగా ఆర్థికంగా ఎదుగుతుంటే మీ అగ్రకుల దురహంకారంతో మరి ఎదుగుదలను అడ్డుకోవాలని చూస్తే మేము ఊరుకోమని వారన్నారు. ఇదే కోవలో ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ను మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి భూములను కబ్జా చేసి వేధించడం సరికాదన్నారు. వేలకోట్లకు ఆదినారాయణ యాదవ్ను వేధించడం ఎంత మేరకు సమంజసం ఉన్నారు. నీ భూ అక్రమాలన్నీ కూడా ప్రపంచానికి తెలిసిందే అని అన్నారు. కాలేజీలను అడ్డుపెట్టుకొని బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల ఉపకార వేతనాలను నీకు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. స్కాలర్షిప్ లు, ఉపకార వేతనాలు ద్వారా కోట్ల రూపాయలకు పడగలెత్తిన విషయం ప్రజలకు తెలలుసన్నారు. కియా కార్ల ఫ్యాక్టరీ రాకముందు 2016 సంవత్సరంలో 250 ఎకరాల భూమిని ఆదినారాయణ యాదవ్ కొనుగోలు చేసిన విషయం అందరికీ తెలిసిందేనని కుల సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఎక్కడైనా జిల్లాలో నీకు భూములు కావాలనుకుంటే రైతులు మీద అక్రమ కేసులు బనాయించి రైతులను బెదిరించిన సంస్కృతి నీది కాదా అని వారు ప్రశ్నించారు. భూ వివాదాలను అలుసుగా తీసుకొని ఎంతోమంది సామాన్యుల భూములను తీసుకోవడం నీకు వెన్నతో పెట్టిన విద్యనేనని వారు అన్నారు. నేతి బీరకాయ లాంటి మాటల గారడితో మనుషులను మాయ చేస్తూ పార్టీల్లోనూ ప్రజలతోనూ పనులు చేసుకోవడం నీకు అలవాటేనన్నారు. పైకి పైకి మాత్రం మంచి మాటలు మాట్లాడతారు... లోపల అంతా అగ్రకుల విషమేనని పల్లె పై వారు విరుచుకుపడ్డారు. సొసైటీ పైన అనేక వార్తాపత్రికలలో ఎన్నో కథనాలు పుంకాను పుంకాలుగా వస్తున్నాయని ఇవన్నీ కూడా నిజము కాదా...? నిప్పు లేనిదే పొగ రాదని వారు విమర్శించారు. ఆదినారాయణ యాదవ్ కు ఏమైనా జరిగితే మేమందరం ఉన్నామని వారు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఆదినారాయణ యాదవ్ కు మద్దతుగా ఎన్ని పోరాటాల కైనా సిద్ధమని ఈ సందర్భంగా అన్నారు. ఇకనైనా పల్లె రఘునాథ్ రెడ్డి తన రాజకీయ క్రీడలో భూ దందాలు ఆక్రమాలు పోలీసులను అడ్డుపెట్టుకొని అధికారంతో మీరు చేసే దౌర్జన్యాలు మానుకోకపోతే రాజకీయంగా తగిన బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు. గుడ్డు మరి ఆదినారాయణ యాదవ్ కు మద్దతు గా ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులు, హంపావతి గోవిందు, శ్రీరాములు, మనోహర్, జన బలం భాష, బుడగ జంగాల సంఘం నాయకులు అంజి, దాసిగానిపల్లి కుల్లాయప్ప, ఐ ఎం ఎం భాష, వెంకటకృష్ణ, ఆదినారాయణ, లాలు నాయక్, గోవింద నాయక్ విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# చరిత్ర సృష్టించిన సూర్యకుమార్ యాదవ్




ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ స్టార్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. క్యాష్ రిచ్ లీగ్‌లో ఓ సింగిల్ సీజన్‌లో 700 అంతకంటే ఎక్కువ పరుగులు సాధించిన తొలి ముంబై ఇండియన్స్ బ్యాటర్‌గా, ఐపీఎల్‌లో ఈ ఘనత సాధించిన తొలి నాన్ ఓపెనర్‌గా రికార్డు నెలకొల్పాడు. నిన్న (జూన్ 1) పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌తో కలుపుకొని స్కై ఈ సీజన్‌లో 16 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 167.92 స్ట్రయిక్‌రేట్‌తో 65.18 సగటున, 5 హాఫ్ సెంచరీల సాయంతో 717 పరుగులు చేశాడు. స్కై ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. సూర్యకుమార్ తర్వాత ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ముంబై ఇండియన్స్ ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. సచిన్ 2010 సీజన్‌లో 618 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో స్కై సచిన్ రికార్డును అధిగమించాడు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన టాప్-6 ఆటగాళ్లు.. సాయి సుదర్శన్- 5 మ్యాచ్‌ల్లో 759 పరుగులు సూర్యకుమార్ యాదవ్- 16 మ్యాచ్‌ల్లో 717 పరుగులు శుభ్‌మన్ గిల్-15 మ్యాచ్‌ల్లో 650 పరుగులు మిచెల్ మార్ష్- 13 మ్యాచ్‌ల్లో 627 పరుగులు విరాట్ కోహ్లి-14 మ్యాచ్‌ల్లో 614 పరుగులు శ్రేయస్ అయ్యర్-16 మ్యాచ్‌ల్లో 603 పరుగులు ఈ సీజన్‌లో స్కై మరో ఘనత కూడా సొంతం చేసుకున్నాడు. వరుసగా 16 ఇన్నింగ్స్‌ల్లో 25 ప్లస్ స్కోర్లు చేశాడు. క్యాష్ రిచ్ లీగ్ చరిత్రలో ఎవరూ వరుసగా ఇన్ని ఇన్నింగ్స్‌ల్లో 25 ప్లస్ స్కోర్లు చేయలేదు. స్కై తర్వాత అత్యధికంగా రాబిన్ ఉతప్ప వరుసగా 10 ఇన్నింగ్స్‌ల్లో 25 ప్లస్ స్కోర్లు చేశాడు (2014లో కేకేఆర్ తరఫున). స్కై, ఉతప్ప తర్వాత సాయి సుదర్శన్ (9, 2023-24, గుజరాత్), విరాట్ కోహ్లి (9, 2024-25, ఆర్సీబీ) అత్యధిక ఇన్నింగ్స్‌ల్లో (వరుసగా) ఈ ఘనత సాధించారు. ఈ సీజన్‌లో స్కై చేసిన పరుగులు (తాజా ఇన్నింగ్స్‌తో మొదలు).. 44 (26), 33 (20), 57 (39), 73 నాటౌట్ (43), 24 (35), 48 నాటౌట్ (23), 54 (28), 40 నాటౌట్ (19), 68 నాటౌట్ (30), 26 (15), 40 (28), 28 (26), 67 (43), 27 నాటౌట్ (9), 48 (28), 29 (26) ఐపీఎల్‌లో ఓ సీజన్‌లో 700 ప్లస్ పరుగులు చేసిన ఆటగాళ్లు.. విరాట్ కోహ్లి-973 (2016) శుభ్‌మన్ గిల్-890 (2023) జోస్ బట్లర్-863 (2022) డేవిడ్ వార్నర్-848 (2016) సాయి సుదర్శన్-759 (2025) విరాట్ కోహ్లి-741 (2024) కేన్ విలియమ్సన్-735 (2018) క్రిస్ గేల్-733 (2012) మైక్ హస్సీ-733 (2013) డుప్లెసిస్-730 (2023) సూర్యకుమార్ యాదవ్-717 (2025) క్రిస్ గేల్-708 (2013) ఇదిలా ఉంటే, ఈ సీజన్‌లో సూర్యకుమార్ చెలరేగినా ముంబై ఇండియన్స్ ప్రయాణం క్వాలిఫయర్-2లోనే ముగిసింది. నిన్న (జూన్ 1) పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో ముంబై 5 వికెట్ల తేడాతో పరాజయంపాలై లీగ్ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌లో స్కై విలువైన ఇన్నింగ్స్ (26 బంతుల్లో 44బీ 4 ఫోర్లు, 3 సిక్సర్లు) ఆడాడు. బ్యాటింగ్‌లో సత్తా చాటినా ముంబై బౌలర్లు 203 పరుగుల స్కోర్‌ను డిఫెండ్ చేసుకోలేకపోయారు. శ్రేయస్ అయ్యర్ (87 నాటౌట్) పంజాబ్‌ను విజయతీరాలకు చేర్చాడు. ఈ గెలుపుతో పంజాబ్ ఫైనల్‌కు చేరింది. ఫైనల్లో ఆర్సీబీతో అమీతుమీ తేల్చుకుంటుంది.

# అతడొక అత్యద్భుతం.. మేము అనుకున్నది జరగలేదు: హార్దిక్



ఐపీఎల్-2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ పోరాటం ముగిసింది. ఆదివారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫయర్-2లో 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైన ముంబై ఇండియన్స్.. ఈ టోర్నీ నుంచి ఇంటిముఖం పట్టింది. తొలుత బ్యాటింగ్‌లో అదరగొట్టిన ముంబై, బౌలింగ్‌లో మాత్రం చేతులెత్తేసింది. ఆఖరికి ఆ జట్టు ప్రధాన బౌలర్ బుమ్రా సైతం తేలిపోయాడు. 204 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి పంజాబ్ కింగ్స్ 5 వికెట్లు కోల్పోయి 19 ఓవర్లలో చేధించింది. పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అయ్యర్ 41 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌లతో 87 పరుగులు చేసి తన జట్టును ఫైనల్‌కు చేర్చాడు. అతడితో పాటు జోష్ ఇంగ్లిష్(38), వధేరా(48) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. ముంబై బౌలర్లలో అశ్వినీ కుమార్ రెండు, బౌల్ట్, హార్దిక్ పాండ్యా తలా వికెట్ సాధించారు. బుమ్రా తన నాలుగు ఓవర్ల కోటాలో వికెట్ ఏమీ తీయకుండా ఏకంగా 40 పరుగులు సమర్పించుకున్నాడు. ఇక ఈ ఓటమిపై మ్యాచ్ అనంతరం ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా స్పందించాడు. బ్యాటింగ్‌లో రాణించినా, బౌలింగ్‌లో విఫలమయ్యామని హార్దిక్ అన్నాడు. "శ్రేయస్ అయ్యర్ అసాధరణ ప్రదర్శన కనబరిచాడు. అతడు ఆడిన షాట్లు అత్యద్భుతం. అయ్యర్‌తో పాటు మిగిలిన బ్యాటర్లు కూడా చాలా బాగా బ్యాటింగ్ చేశారు. మా ఇన్నింగ్స్ తర్వాత ఈ టార్గెట్‌ను డిఫెండ్ చేసుకోవచ్చు అని భావించామ. కానీ ఇటువంటి కీలక మ్యాచ్‌లలో బౌలింగ్ యూనిట్ కూడా సమిష్టిగా రాణించడం చాలా ముఖ్యం. ఈ మ్యాచ్‌లో మా బౌలర్లు తమ ప్రణాళికలను సరిగ్గా అమలు చేయలేకపోయారు. పంజాబ్ బ్యాటర్లు చాలా ప్రశాంతంగా కన్పించారు. వారు తమ అద్భుత బ్యాటింగ్‌తో మమ్మల్ని ఒత్తిడిలోకి నెట్టారు. ఫస్ట్ ఇన్నింగ్స్‌కు సెకెండ్ ఇన్నింగ్స్‌కు పిచ్‌లో పెద్దగా మార్పులేదు. కొంచెం మంచు ప్రభావం ఉన్నప్పటకి దానిని మా ఓటమికి సాకుగా చెప్పాలనుకోవడం లేదు. కెప్టెన్‌గా నేను కూడా అంత వ్యూహాత్మకంగా వ్యవహరించలేకపోయాను. సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేయడం, సరైన సమయంలో సరైన బౌలర్‌ను ఉపయోగించడం వంటివి చేసుంటే ఫలితం భిన్నంగా ఉండేది. బుమ్రాను సరైన సమయంలో బౌలింగ్ చేయించాని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే 17వ ఓవర్ వేయించి ఉంటే మరి తొందరయ్యేది. ఆ సమయంలో 4 ఓవర్లలో పంజాబ్ విజయానికి 41 పరుగులు అవసరమయ్యాయి. ఆఖరి మూడు ఓవర్లలో బుమ్రాతో ఓవర్ వేయించాలని మేము ప్లాన్ చేశాము. 18 బంతులు మిగిలిఉన్నప్పటికి బుమ్రా తన అనుభవంతో ప్రత్యేకంగా ఏదైనా చేయగలడు అని భావించాము. కానీ దురదృష్టవశాత్తు మేము అనుకున్నది ఈ రోజు జరగలేదు" అని పోస్ట్ మ్యాచ్ ప్రెజెంటేషన్‌లో పాండ్యా పేర్కొన్నాడు. ఇక మంగళవారం అహ్మదాబాద్ వేదికగా జరగనున్న తుది పోరులో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనున్నాయి.

# చరిత్ర సృష్టించిన ఆదిల్ రషీద్




ఇంగ్లండ్ స్పిన్ బౌలర్ ఆదిల్ రషీద్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లలో అత్యధిక వికెట్లు తీసిన ఇంగ్లండ్ స్పిన్నర్‌గా అవతరించాడు. వెస్టిండీస్‌తో నిన్న (జూన్ 1) జరిగిన రెండో వన్డేలో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో 4 వికెట్లు తీసిన రషీద్ తన వన్డే వికెట్ల సంఖ్యను 221కి పెంచుకున్నాడు. రషీద్ టీ20ల్లో 131, టెస్ట్‌ల్లో 60 వికెట్లు తీశాడు. మొత్తం కలిపి రషీద్ తన అంతర్జాతీయ కెరీర్‌లో 298 ఇన్నింగ్స్‌ల్లో 412 వికెట్లు తీశాడు. ఇంగ్లండ్ క్రికెట్ చరిత్రలో మరే స్పిన్నర్ ఇన్ని వికెట్లు తీయలేదు. నిన్నటి మ్యాచ్‌లో రషీద్ గ్రేమ్ స్వాన్‌ను (223 ఇన్నింగ్స్‌ల్లో 410 వికెట్లు) అధిగమించి అత్యధిక వికెట్లు తీసిన ఇంగ్లిష్ స్పిన్నర్‌గా అవతరించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన టాప్-5 ఇంగ్లండ్ స్పిన్నర్లు.. ఆదిల్ రషీద్-412 (298 ఇన్నింగ్స్‌లు) గ్రేమ్ స్వాన్-410 (223) మొయిన్ అలీ-366 (318) అండర్‌వుడ్-329 (175) జాన్ ఎంబురే-223 (164) ఓవరాల్‌గా ఇంగ్లండ్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రికార్డు దిగ్గజ పేసర్ జేమ్స్ ఆండర్సన్ పేరిట ఉంది. ఆండర్సన్ ఇంగ్లండ్ తరఫున 560 ఇన్నింగ్స్‌ల్లో 991 వికెట్లు తీశాడు (మూడు ఫార్మాట్లు కలిపి). ఆండర్సన్ తర్వాత స్టువర్ట్ బ్రాడ్ (485 ఇన్నింగ్స్‌ల్లో 847 వికెట్లు), ఇయాన్ బోథమ్ (283 ఇన్నింగ్స్‌ల్లో 528 వికెట్లు), డారెన్ గాఫ్ (252 ఇన్నింగ్స్‌ల్లో 466 వికెట్లు) ఇంగ్లండ్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లుగా ఉన్నారు. ఈ జాబితాలో ఆదిల్ రషీద్ ఐదో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మొదటి నలుగురు పేసర్లే కావడం విశేషం. ఇదిలా ఉంటే, నిన్న వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తద్వారా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 తేడాతో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ కీసీ కార్టీ సెంచరీతో (103) చెలరేగడంతో 47.4 ఓవర్లలో 308 పరుగులు చేసింది. అనంతరం జో రూట్ భారీ సెంచరీతో (166 నాటౌట్) చెలరేగడంతో ఇంగ్లండ్ 48.5 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆదిల్ రషీద్ 4 వికెట్లు తీసి వెస్టిండీస్‌ను ఆలౌట్ చేయడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ సిరీస్‌లో నామమాత్రపు మూడో వన్డే లండన్‌లోని కెన్నింగ్‌స్టన్ ఓవర్‌లో జూన్ 3న జరుగనుంది.

# రిటైర్మెంట్ ప్రకటించిన గ్లెన్ మాక్స్‌వెల్

ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ వన్డేలకు మాక్స్‌వెల్ వీడ్కోలు పలికాడు. ఫైనల్ వర్డ్ పాడ్‌కాస్ట్‌కు ఇ?చ్చిన ఇంటర్వ్యూలో మాక్సీ తన నిర్ణయాన్ని వెల్లడించాడు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని తన స్థానంలో యువ ఆటగాళ్లకు అవకాశమిచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు 36 ఏళ్ల మాక్స్‌వెల్ వెల్లడించాడు. ఆసీస్ చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీతో చర్చించాకే 50 ఓవర్ల ఫార్మాట్ నుంచి తన తప్పుకుంటున్నట్లు ఈ స్టార్ ఆల్‌రౌండర్ తెలిపాడు. పదేపదే గాయాల బారిన పడడం కూడా మాక్సీ ఆకస్మిక రిటైర్మెంట్‌కు ఒక ప్రధాన కారణం కావచ్చు. ఇక ఈ విషయాన్ని క్రికెట్ ఆస్ట్రేలియా కూడా ధ్రువీకరించింది. 2012లో ఆస్ట్రేలియా తరఫున అరంగేట్రం చేసిన మాక్స్‌వెల్.. తన 13 ఏళ్ల వన్డే కెరీర్‌లో ఎన్నో అసాధారణ ఘనతలను అందుకున్నాడు. ముఖ్యంగా వన్డే ప్రపంచకప్-2023లో అఫ్గానిస్తాన్‌పై మాక్సీ ఆడిన ఇన్నింగ్స్ సదరు క్రికెట్ అభిమానికి ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఓ వైపు గాయంతో బాధపడుతూ ఒంటి కాలితో అఫ్గానిస్తాన్‌పై విరోచిత డబుల్ సెంచరీతో మాక్స్‌వెల్ చెలరేగాడు.




ఆఖరి వరకు క్రీజులో ఉండి తన జట్టును సెమీఫైనల్‌కు మాక్స్‌వెల్ చేర్చాడు. ఇక తన వన్డే కెరీర్ లో 149 వన్డేలు ఆడిన మాక్స్ వెల్.. 4,000 పరుగులు సాధించాడు. అదేవిధంగా అతడు 77 వికెట్లు కూడా వన్డేల్లో పడగొట్టాడు. 2015, 2019లో ఆస్ట్రేలియా ప్రపంచ కప్ విజయాలు సాధించడంలో గ్లెన్ మాక్స్‌వెల్ కీలక పాత్ర పోషించాడు. చివరగా ఆస్ట్రేలియా తరపున వన్డే మ్యాచ్ ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాడు. కాగా దాదాపు ఎనిమిదేళ్ల నుంచి టెస్టులకు కూడా దూరంగా ఉన్న మాక్స్‌వెల్.. ఇకపై కేవలం టీ20ల్లో మాత్రమే కొనసాగే ఛాన్స్ ఉంది.

## చికెన్‌గున్యా ఎఫెక్ట్..
## ఎమర్జింగ్ ఆసియా కప్ వాయిదా..!






2025 : మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కావాల్సిన మహిళల ఎమర్జింగ్ ఆసియా కప్ వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం శ్రీలంక వేదికగా జూన్ 6 నుంచి టోర్నీ మొదలవ్వాల్సింది. కానీ, హఠాత్తుగా టోర్నీని నిలిపివేస్తున్నట్టు ఆసియా క్రికెట్ కౌన్సిల్ సోమవారం వెల్లడించింది. అసలు కారణం ఏంటంటే..? శ్రీలంకలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవు. ఈ విషయాన్ని ఆ దేశ క్రికెట్ అధ్యక్షడు షమ్మీ సిల్వా ఏసీసీ దృష్టి కి తీసుకువచ్చాడు. దాంతో, క్రికెటర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని టోర్నీని వాయిదా వేయాలని ఏసీసీని ఆయన అభ్యర్థించారు. సో.. కొన్ని రోజులు నిర్ణయం తీసుకుంది. అయితే.. కొత్త షెడ్యూల్‌ను ఎప్పుడు ప్రకటిస్తారు? అనేది మాత్రం తెలియడం లేదు. 'మా దేశంలో ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా లేదు. పైగా చికెన్‌గున్యా కేసులు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నిర్వహణ సవాల్‌గా మారనుంది. అందుకే.. కొన్ని రోజులు టోర్నీని వాయిదా వేయాలని ఏసీసీకి విజ్ఞప్తి చేస్తూ లేఖ రాశాను' అని శ్రీలంక క్రికెట్ అధ్యక్షుడు షమ్మీ సిల్వా వెల్లడించాడు. ఆయన లేఖ అందిన తర్వాత క్రికెటర్ల ఆరోగ్యమే తమ తొలి ప్రాధాన్యమంటూ టోర్నీని నిలిపి వేస్తున్నట్టు తెలిపింది. 'యువ మహిళా క్రికెటర్లు తమ నైపుణ్యాలను మెరుగు పరచుకునేందుకు ఏసీసీ అవకాశాలు కల్పిస్తుంది. ఆసియాలో మహిళా క్రికెట్ గతిని మార్చడంలో ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ ఎంతో ఉపకరిస్తుంది. అయితే.. శ్రీలంకలో పరిస్థితుల గురించి తెలిశాక టోర్నీని వాయిదా వేయడమే సరైన నిర్ణయమని భావించాం. వీలైనంత త్వరగా కొత్త షెడ్యూల్‌ను విడుదల చేస్తాం 'అని ఏసీసీ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ తెలిపాడు.

### భారత్ తొలి ఛాంపియన్






మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌ను 2023లో తొలిసారి నిర్వహించారు. ఆ టోర్నీలో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన భారత ఏ జట్టు జయకేతనం ఎగురవేసింది. ఉత్కంఠ రేపిన ఫైనల్లో బంగ్లాదేశ్ ఏ జట్టుపై 31 పరుగుల తేడాతో గెలుపొంది ట్రోఫీని కైవసం చేసుకుంది.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com